ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123143

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా	పోస్టుద్వారా
	రు.పై.	రు.పై.
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
సంవత్సరానికి	62-80	70-00

మేనేజింగ్ డైరెక్టర్, 'ఆంధ్రజ్యోతి' పో. బా. నెం.712 — విజయవాడ-10.

సంపుటి 14
సంచిక 315

విజయవాడ, మే 21, 1974 మంగళవారం

4 పేజీలు
18 పైసలు

మిఠాయి వర్తకుల మోసం

న్యూఢిల్లీ, మే 20—

మిఠాయి వర్తకులు డబ్బాలు, పెట్టెలు వగైరాలను విరిగా తూకం వేయకుండా వుండడంద్వారా నగటున వందమంది మాటయితే రూపాయల వరకు లాభాన్ని పొందుతున్నట్టు ఇండియా సర్వే వినియోగదారుల మండలి దర్యాప్తులో వెల్లడైంది. ప్రభుత్వం నిర్బంధాలను ప్రవేశపెట్టినప్పటికి మిఠాయి వర్తకులలో హెచ్చుమంది వస్తువులతోపాటు కంటెయినర్లను కూడా కలిపి తూకం వేయడం జరుగుతున్నదని ఈ మండలి తెలియజేసింది. మిఠాయి వర్తకులతో తూకాలు, కొలతలు కాక అధికారులతో కొందరు లాలూచీపడుతున్నట్టు కూడా ఈ మండలి ఆరోపించింది.

కల్తీ సారా సంఘటనపై మేజిస్ట్రేట్ దర్యాప్తు

మృతులసంఖ్య 27 కు పెరుగుదల: మంగళగిరికి పోలీసు ఇన్‌స్పెక్టర్ - జనరల్ సలామ్‌ఖాన్ రాక

విజయవాడ, మే 20— గుంటూరు జిల్లా మంగళగిరి ప్రాంతం గ్రామాలలో తిన్న జరిగిన కల్తీ సారా దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 26 కు పెరిగింది.

గుంటూరు ఆసుపత్రిలో 27. తెనాలిలో 7. మంగళగిరిలో ఐదుగురు చికిత్స పొందుతున్నారు.

రెవిన్యూలోన్ వద్యుడు, ఎక్సయిజు కమిషనరు శ్రీ అల్‌డె నేడు హైదరాబాద్ నుంచి వచ్చారు.

వారు డి ఐ జి. శ్రీ ఎం.ఎ. ఫ. ఖాన్ కలెక్టర్ శ్రీ కె. తంద్రయ్య, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు గారితో మంగళగిరి పరిసర గ్రామాలను చూసివచ్చారు.

శ్రీ అల్‌డె పత్రికలవారితో మాట్లాడుతూ, ప్రభుత్వ సారాయిలో ఎట్టి దోషము లేదని, కంట్రాక్టర్లు వివిధ రకములుగా కల్తీ చేస్తున్నట్టు అనుమానంగా వున్నదని ఆరోపించారు.

రెక్టిఫైడ్ స్పిరిట్ పేరుతో హైదరాబాదు నుంచి డొంగరవాణా చేసున్నట్టు కూడా అనుమానంగా వున్నదని అన్నారు.

కల్తీ సారా త్రాగి మరణించినవారి సంఖ్య 26 కు పెరిగింది.

గుంటూరు ఆసుపత్రిలో 27. తెనాలిలో 7. మంగళగిరిలో ఐదుగురు చికిత్స పొందుతున్నారు.

పోలీసుల దర్యాప్తు

హైదరాబాద్, మే 20— ఈ సారాత్రాగిన వారు అయా ప్రాంతాలకు వెళ్ళే అవకాశంపై పొరుగు జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు.

మొత్తం 200 మంది సారా త్రాగి వుంటారని, వీరిలో 150 మంది పెదవడ్లపూడి, తాడేపల్లి, రేపేంద్రనాథ్, పెమ్మూడ గ్రామాలకు చెందినవారని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

82 మందిని మంగళగిరి ఆసుపత్రికి చికిత్సకై తీసుకువచ్చి, వారిలో 31 మందిని అనంతరం గుంటూరు ఆసుపత్రికి తరలించారు.

హైదరాబాద్ సారా కంట్రాక్టర్లకు ఈ సంఘటనతో ఏదైనా సంబంధం కలదేమో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మేజిస్ట్రేట్ దర్యాప్తుకు ముఖ్యమంత్రి ఆదేశం

అడ్డుకుంపై మేజిస్ట్రేటు దర్యాప్తు జరిపి తమకివ్వడంగా గుంటూరు కలెక్టరును ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆదేశించారు.

వెంటనే మంగళగిరికి వెళ్ళి పరిస్థితిని స్వయంగా చూడవలసిందిగా ఇన్‌స్పెక్టర్ జనరల్ అబ్దుల్ సలాంఖాన్‌ను, ఎక్సయిజ్ కమిషనర్ ఆంధ్రదేశు ఆదేశించారు.

గుంటూరు జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్, సెంట్రల్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ ఇప్పటికే మంగళగిరిలో మకాంచేసి వున్నారు.

వారు నేడు వెళ్ళి తీవ్రతకు పాల్పడ్డ సైనంత ప్రయత్నించేసి. పెక్కుమంది ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన వారి శిక్షించాలనని ముఖ్యమంత్రి యు. ఎన్. జి విలేకరితో మాట్లాడుతూ చెప్పారు.

ఇన్‌స్పెక్టరు జనరల్ ఈ ఉదయం బయలుదేరి మంగళగిరి వెళ్లారు.

అధికార ప్రతినిధి వివరణ

పెదవడ్లపూడి ఆ పరిసర ప్రాంతాలలో కల్తీసారాయివల్ల అస్వస్థులైన వారికి చికిత్స చేసేందుకు అవసరమైన మందులు, శిక్షణలు గుంటూరు నుంచి పంపేటట్టు అధికార ప్రతినిధి ఒకరు పత్రికలవారికి చెప్పారు.

ప్రభుత్వ సారా గిడ్డంగులనుంచి సమీపాన

1974 మే 21 మంగళవారం	1974 మే 22 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర వైశాఖ బహుళ అమావాస్య: రా॥ 2.29 తరువాత: ఉ॥ 8.29 వర్జ్యం: రా॥ 8.12 నుంచి 9.46 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర వైశాఖ శుద్ధ పాడ్యమి: రా॥ 12.53 తృతీయ: ఉ॥ 7.54 వర్జ్యం: రా॥ 11.13 నుంచి 12.50 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

మహత్తర విజయం

ఒక శక్తిని, లేదా వస్తువును మంచికి, చెడుకు సమానంగానే వుపయోగించవచ్చు.

ప్రాణంపోయే రోగికి శస్త్రచికిత్సచేసి ప్రాణం పోయవచ్చు. దానికి వుపయోగించే శక్తిని తయారుచేసేది ఉక్కుతోనే.

అదే విధంగా శక్తితో కుత్తుకను పుత్తరించి ప్రాణం తీయవచ్చు కూడా. దానికి వుపయోగించే శక్తిని తయారుచేసేది కూడా ఉక్కుతోనే.

అణుశక్తికూడా అంతే. కావాలనుకుంటే, దాన్ని మనం మానవమారణహోమానికి వుపయోగించవచ్చు; లేదా, దానినే విశ్వమానవ కళ్యాణానికి వినియోగించవచ్చు.

ఇంతటి మహత్తర శక్తిగల అణుశక్తి సైనిక ప్రయోజనాలకు కాక, మానవ కళ్యాణానికే వుపయోగించాలని మొదటినుంచి భారత దేశం ఉద్ఘోషిస్తున్నది.

ఈ దృష్టితోనే ఇండియాకు స్వాతంత్ర్యం రాకపూర్వంనుంచి కూడా—1944 నుంచే—ప్రసిద్ధ భారతీయ అణుశాస్త్రవేత్త డాక్టర్ భాభా అణుశక్తిరంగంలో పరిశోధనలు జరుపుతూ వచ్చారు. స్వాతంత్ర్యానంతరం భారత దేశంకూడా ఈ విధానాన్ని అవలంబిస్తూ వచ్చింది.

ఈ విధానానికి అనుగుణంగానే శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి ఏ మేరకు తోడ్పడగలదోనని భారత ప్రభుత్వం మొన్న భూగర్భంలో దాన్ని జయప్రదంగా పరీక్షించి చూసింది.

భారతీయ అణుశక్తి పరిశోధన చరిత్రలో ఇది అద్భుతమైన విజయం; కడచిన మూడు దశాబ్దాలుగా ఈ రంగంలో మన శాస్త్రవేత్తలు చేస్తున్న కృషికి ఇది పరాకాష్ఠ.

ఈ ప్రయోగం ఇతర దేశాలు జరిపిన అణుశక్తి పరీక్షలతో పోల్చితే చిన్నదే కావచ్చు. కాని, మొన్న భారతీయ అణుశక్తి సంఘం జరిపిన పరీక్షలో ఆవిర్భవించిన శక్తి పదివేల టన్నుల టి.ఎన్.టి. వుంటుందని, ఇది 1945 ఆగస్టులో హిరోషిమాపై ప్రయోగించిన అమెరికన్ యాటంబాంబు శక్తికి సమానమని శాస్త్రవేత్తల అంచనా. అయినప్పుడు, మొన్నటి పరీక్షను తక్కువ అంచనా వేయడానికి వీలులేదు.

గనుల పరిశోధన మొదలైన శాంతి కాలపు ప్రయోజనాలకే ఈ పరీక్ష వుద్దిష్టమైనదన్నీ తన అణుశక్తిని సైనికావసరాలకు వినియోగించే వుద్దేశ్యం భారతదేశానికి లేదని ప్రధాని ఇందిరా గాంధి వెంటనే స్పష్టంచేశారు. అందువల్ల, భారతదేశం సాధించిన ఈ విజయానికి ఏ దేశం ఆందోళన చెందనక్కరలేదు.

అయినా, ఇంతవరకు అగ్రరాజ్యాలకే—బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, రష్యా, చైనాలకే—పరిమితమై వున్న అణువిచ్ఛేదరహస్యం భారత దేశానికి కూడా సుగ్రాహ్యం కావడం కొన్ని రాజ్యాలకు కన్నెర్ర కావచ్చు; మరికొన్ని రాజ్యాలకు అసూయ కారణం కావచ్చు; ఇంకా కొన్ని రాజ్యాలకు ఆగ్రహ కారణం కావచ్చు.

అయినా, మనం వీటిని పరిగణించనక్కరలేదు. శాంతియుతమైన ప్రయోజనాలకు అణుశక్తి ఏ మేరకు వుపయోగపడుతుందో తెలుసుకొనడానికి మనం నిరంతరం మరింతగా పరిశోధనలు కొనసాగించవలసిందే.

ఇది అణుయుగం. ఈ యుగంలో ఆధునిక మానవునికి అణుశక్తి కొంగుబంగారం వంటిది. దానితో ఆధునిక మానవజీవితాన్ని మరింతగా సౌభాగ్యదాయకంగా, సౌకర్యసమన్వితంగా రూపొందించవచ్చు. అణువిజ్ఞాన శాస్త్రంతో మానవుడు ఆధునిక నాగరిక జీవితంలో ఉన్నతోన్నత శిఖరాలను అధిరోహించవచ్చు.

భారతదేశం ఈ విజయాన్ని సాధించడానికి ఆదిలో కలులుగన్న కీర్తిశేషులు డాక్టర్ భాభా, డాక్టర్ విక్రం సారాభాయిలకు భారతదేశం నేడు జోహార్లు అర్పిస్తున్నది; ఈ విజయానికి కారకుడైన అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ సేత్నాను, ఇతర అణుశాస్త్రవేత్తలను భారతదేశం అభినందిస్తున్నది.

కల్తీ సారా దుర్ఘటన

నష్టపడిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం

గుంటూరు, మే 19— ప్రభుత్వఅనుమతితో దాదాపు 35మంది చికిత్సపొందుతున్నారుమంగళగిరి, గుంటూరు ఆసుపత్రులలో దాదాపు 150 మందికి కిడ్నీ పేషెంట్లుగా చికిత్సచేసి పంపివేశారు.

మృతి పొందిన వారి కుటుంబాలకు గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. నందయ్య ఒక్కొక్కరికి ఎక్స్ గ్రేషియాగా రు 200/- ఇచ్చారు.

ఎక్సయిజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

మంగళగిరి ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టరును సస్పెండ్ చేశారు. జిల్లాకలెక్టరు మెజిస్టీరియల్ దర్యాప్తుకు ఉత్తర్వు చేశారు.

మంగళగిరి కంట్రాక్టర్లు శ్రీయం. వెంకటేశ్వర్లు, శ్రీకె. మన్నారెడ్డిలను అరెస్టుచేశారు. జిల్లాలో సారాయి అమ్మకాన్ని నిలిపివేశారు.

మంగళగిరి, కాదేవల్లి, పెదవడ్లపూడి లలో మూడు ఇట్లుగా డాక్టర్ల వైద్యవసతి పొయం చేస్తున్నారు.

ఈ "మృత్యుసారాయిన్ని" తెనాలి సమీప గ్రామాలకు చెందినవారు ఎంత మంది సేవించింది అచ్చితంగా తెలియదు. అయితే, అర్థరాత్రి తనిపోయినట్టు పెదవడ్ల పూరిగ్రామంనుంచి వరమానం అందినదని పోలీసులు తెలియజేశారు.

విషపూరితమైనట్టు చెప్పబడుతున్న ఆ సారాయిన్ని త్రాగిన వెంటనే కాదేవల్లి, రవీంద్రపాడు గ్రామాలనుంచి మొత్తం ఏడుగురు మరణించారు. చిలువూరు కె. పి-వర్క్సు గ్రామాలనుంచి చెరి ఇద్దరు మరణించారు.

విషపూరితమైన ఈ మద్యాన్ని ఎంత మంది త్రాగింది తమగోవలసిందిగా పరిసర గ్రామాలకు వరమానం పంపినట్టు పోలీసువర్గాలు పేర్కొన్నాయి.

హైదరాబాద్‌కు చెందిన ఎఱ్ఱవేటి కంట్రాక్టరు తన "మృత్యుసారాయిన్ని" సప్లయి చేసినట్టు పోలీసులు అన్నారు.

52 కొట్ల విలువగల సుగంధ ద్రవ్యాల ఎగుమతులు

న్యూఢిల్లీ, మే 20— 1973-74 సంవత్సరంలో 52.74 కోట్లరూపాయల విలువకే మారికం విలువగల సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేయడం జరిగింది.

ఇది ఇంతకుముందు సంవత్సరం కంటే 30 శాతం ఎక్కువ.

ఎగుమతి అయిన వాటిలో మిరియాలకు ప్రథమ స్థానం.

ఉప్పల కేంద్రం రికార్డు

ఉప్పల (స్వీడన్), మే 19— ఇండియా చిన్న జరిపిన 'అణుశక్తి పరీక్షను ఉప్పల భూగర్భ పరిశోధన సంస్థ రికార్డు చేసినట్టు, దాని కొన్ని కీలక ఉప్పులు వుండగలదని నేడు ప్రకటించారు.

ఇది 1969 లో చైనా జరిపిన అణుశక్తి పరీక్షలో సమానమైనదని ప్రొఫెసర్ మార్కస్ వాన్ చెప్పారు.

రైల్వే సమ్మె కొనసాగించడానికే కార్యాచరణ సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 19— పూర్తి శక్తితో పట్టుదలగా సమ్మెకొనసాగించి తీరవలెనని, ప్రభుత్వం మొండి తనాన్ని వదలిందాలని రైల్వే ఉద్యోగుల కార్యాచరణ సంఘం నేడు నిశ్చయించింది.

సమ్మె పరిస్థితిపై కార్యాచరణ సంఘం నేడు మూడు గంటలపాటు సమీక్షించింది.

రైల్వే ఉద్యోగులు పట్టు వదలరాదని, "మన మహత్తరమైన ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విఫలం చేయాలి" అనికూడా ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

సమ్మె ముగిసే అవకాశమే లేదా ?

న్యూఢిల్లీ, మే 19— నేడు 12 వ రోజులోకి ప్రవేశించిన రైల్వే ఉద్యోగుల సమ్మె ముగిసే సూచనలు కానరావడంలేదు.

అన్ని రైల్వే మండలాలలోను సీట్లింపు విధులను హెచ్చు సంఖ్యలో స్వీకరించడం ప్రారంభించిన పరిణామాలు గుడ్స్ బళ్ళ నిర్వహణ బాగా మెరుగైనదని రైల్వే శాఖ ప్రకటించింది. అయితే రైల్వే కార్యాచరణ సమన్వయ సంఘం ఈ ప్రకటనను నవాలు చేసింది.

శ్రీ చవాన్ ఆశాభావం

కరాడ్, మే 19— రైల్వే ఉద్యోగుల సమ్మె సమస్యకు ఏదో సరిహద్దురం లభించగలదన్న ఆశాభావాన్ని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవాన్ వ్యక్తంచేశారు.

పూనా—బెంగుళూరు జాతీయ రహదారి పై కరాడ్ సమీపాన కోయినా నదిపైన 20 లక్షల వ్యయంతో నిర్మించిన వంతెనకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన అన్నారు.

రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మే 19— కడచిన 24 గంటలలో ఇంకా 25 వేల మంది ఉద్యోగులు విధులకు హాజరుకావడంతో ప్యాసింజర్ రైళ్ళు, గూడ్సుబళ్ళ నిర్వహణలో అద్భుతమైన అభివృద్ధి కనబడిందని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది నేడు ప్రకటించారు.

ఆగ్నేయ రైల్వేలో 3700 మంది, వాయవ్య రైల్వేలో మూడు వేలమంది తూర్పు రైల్వేలో 2000 మంది, మిగిలిన మండలాలలో వెయ్యిమంది ఉద్యోగులు సమలో ప్రవేశించినట్టు వివరించారు.

దక్షిణమధ్య రైల్వేలో సాధారణ పరిస్థితులు

హైదరాబాద్, మే 19— దక్షిణ మధ్య రైల్వేలో సాధారణ పరిస్థితులు నేడు కూడా కొనసాగినట్టు అధికార ప్రకటన విడుదలయింది.

చిన్న గూడ్‌గేజి, మీటర్‌గేజీలలో 404 గూడ్స్ రైళ్ళు నడిపారు.

గూడూరులో దక్షిణ రైల్వేతో 23 రైళ్ళను మార్చిడి జరిగింది ఇవి 1603 వ్యాగన్లలో సమానం. అలాగే బాలేరులో 1039 వ్యాగన్లకు సమానమైన 18 రైళ్ళు మార్చిడి జరిగింది. 1700 వ్యాగన్లలో ట్రాన్స్‌షిప్‌మెంటు, రీ స్టాకింగ్ జరిగింది.

454 వ్యాగన్ల లోగు, 264 వ్యాగన్ల షిప్‌మెంటు లోడ్ చేశారు. చిన్న 178 వ్యాగన్లు జరు రైళ్ళు నడిపారు.

ఇంటర్‌గేట్‌లలో పంక్చర్ పరీక్షలు కూడా మామూలుగానే నడిచాయి. మొత్తం మీద విభుజకు హాజరైనవారి సంఖ్య మామూలుగానే వుంది.

రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, మే 19— ప్రస్తుతం రైళ్ళను "అమలిలంలేని వ్యక్తులు" నడుపుతున్నందున, ప్రయాణీకులకు రక్షణలేదని రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘం చేసిన ప్రకటన "అవాస్తవికమైన, దురుద్దేశంతోకూడిన" ప్రకటన అని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతినిధి నేడు వర్ణించారు.

43 విద్రోహచర్యలు

కలకత్తా, మే 19— సమ్మె ప్రారంభమైన వర్తమానమంచి ఇప్పటివరకు తూర్పు, ఆగ్నేయ రైల్వేలలో 43 విద్రోహచర్యలు జరిగినట్టు రైల్వేవర్గాలు తెలిపాయి.

ప్రభుత్వానికి ఆర్గురు ఎమ్.పి.ల హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 19— దేశవ్యాపకంగా కొనసాగుతున్న రైల్వే ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కొనసాగిస్తున్న "విలువహీనమైన విధానం" రైల్వేలు సజావుగా నడిచేయడానికి దోహదం చేయకూడదని ప్రభుత్వాన్ని ఆరుగురు ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని నేడు హెచ్చరించారు.

రైల్వేలు లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడానికి కూడా వారు పేర్కొన్నారు.

ఆరుగురు నాయకులు ఒక సంయుక్త ప్రకటనలోనే సమ్మెచేస్తున్న ఉద్యోగులను కొనసాగిస్తున్న దీటుతనాన్ని గర్హించారు. ఇందువల్ల కలిగే పరిణామాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వుంటుందని కూడా స్పష్టం చేశారు.

ఆ ప్రకటపై శ్రీయుతులు రామమూర్తి, ఎస్. ఎమ్. దేవర్, మధులిమాయే, మధుదండావతే డి. రేడ్డి, ఎస్. ఎమ్. జోషి సంతకాలు చేశారు.

ఇండియా అణుశక్తి పరీక్ష

న్యూయార్క్ టైమ్స్ ఆక్రోశం

న్యూఢిల్లీ, మే 20— ఇండియా అణుపరీక్ష జరపడాన్ని "న్యూయార్క్ టైమ్స్" హేళన చేసింది.

ఇండియా శాంతియ విజయాలను అపహరం, జనాభా పెరుగుదల నిరోధం విషయంలో వైఫల్యంతో ఆ పత్రిక పోల్చింది.

అయితే అణ్వస్త్రాల వ్యాప్తికి అగ్రరాజ్యాల విధానాలే కారణమని ఆ పత్రిక విమర్శించింది.

ఎలా పనకార్యం సాధించామనే భారతీయుల ఎత్తుగడని ఆ పత్రిక హేళనచేస్తూ 60 కోట్ల ప్రజలు రోజురోజుకు మరింతగా దారిద్ర్యంలోకి క్రుంగిపోతుంటే ప్రతిష్ఠ కోసం వినియోగించడంపట్ల విస్మయం వ్యక్తం చేయవలసివుంటుందని పేర్కొన్నది.

మహాత్మా గాంధి ఆదర్శవాదం నుంచి ఇందిరా గాంధి "నిమిషం"కు ఇండియా దిగజారిపోయినట్టు ఆ పత్రిక విమర్శించింది.

అభివృద్ధిని విస్మరించి ఆయుధ పాటవాన్ని పెంచడానికి అగ్రరాజ్యాలు అనుసరిస్తున్న విధానాలే ఇందుకు కారణమని ఆ పత్రిక పేర్కొన్నది.

అగ్రరాజ్యాలు వివేకవంతమైన మార్గం చూపిస్తూ ఆదర్శప్రాయంగా వ్యవహరించకపోతే ఇండియా అణుపరీక్ష ప్రపంచానికి అణు వినాశనంనుంచి విముక్తి కల్గించాలనే ప్రయత్నాలు విఫలం కాగలవని ఆ పత్రిక పేర్కొన్నది.

పంగిపారు పత్రిక "ది సైట్స్ టైమ్స్" ఈ సంపుటన పై వ్యాఖ్యానిస్తూ ఇండియా అణుశక్తి రాజ్యం కావడంతో మరింత ఉన్నతంగా నడిచాలని హితవు చెప్పింది.

హైదరాబాద్, మే 20— ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం వర్ధంతి వచ్చే బుధవారంనాడు ఇక్కడి గాంధిభవన్‌లో జరుగుతుంది.

ప్రతి పండించే రైతులకు హెచ్చుగా ఋణాలు

పర్చూరు రైతు మహాసభలో యూనియన్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. ఎఫ్. గట్టా వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక విలేకరి)

పర్చూరు, మే 19— రసాయనిక ఎరువులు, పిత్తనాలు, క్రిమిసంహారక మందుల రాయితీలు అంటికొనాడు పెరిగిపోతున్న దృష్ట్యా, ప్రస్తుతం ప్రతి ఉత్పత్తిదారులకు సంజాయిచేస్తున్న ఋణ శాతం అధికం చేయాలనుకుంటున్నట్టు యూనియన్ బ్యాంకు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. ఎఫ్. గట్టా నేటి పాయంత్రం ఇక్కడ జరిగిన ప్రతి రైతుల మహాసభలో హామీఇచ్చారు.

ఈ ప్రాంతంలో పొగాకు కనిష్ఠ ఎకరాలలో ప్రతిని వండిస్తున్నారని. అందుకు గాను 80 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని ఆయన చెప్పారు. కాని తమ బ్యాంకు మూడున్నరకోట్ల రూపాయలు మాత్రమే ప్రతి రైతులకు మంజూరు చేయడం జరుగుతున్నదని శ్రీ గట్టా తెలిపారు.

రాష్ట్రంలో అన్ని రంగాలలోను 103 శాతం ఋణాల క్రింద ఇవ్వడం జరుగుతున్నదని, ఋణాలను పుచ్చుకోవడంతో పాటు తమ మిగులు ధనాన్ని తమ బ్యాంకులో పెట్టాలని శ్రీ గట్టా విజ్ఞప్తి చేశారు.

తమ బ్యాంకు ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయానికి పరికోట్లు ఇస్తున్నదని. అందులో మూడున్నర కోట్లు ప్రతి. మూడు కోట్లు పొగాకు ఎంటకు. ఇపుడు రెండున్నర కోట్లు చిన్న తరహా పరిశ్రమలకు అందజేస్తున్నట్టు ఆయన చెప్పారు.

రాష్ట్రం మొత్తంమీద యూనియన్ బ్యాంకుకి పన్నెండు బ్రాంచీలున్నాయని శ్రీ గట్టా తెలుపుతూ ఈ సంవత్సరం నల్లగొండ జిల్లాలో రెండు, ఖమ్మం జిల్లాలో రెండు కొత్తగా బ్రాంచీలు ప్రారంభించనున్నట్టు చెప్పారు.

సమావేశానికి ప్రకాశం, గుంటూరు జిల్లాలనుంచి వేలాదిమంది రైతులు అటు ట్రాక్టర్లు, లారీలలో యూనియన్ బ్యాంకు జెండాలు పట్టుకుని వచ్చారు.

సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్ అధ్యక్షత వహిస్తూ, ప్రకాశం జిల్లా వెనుకబడిన ప్రాంతమని, బ్యాంకు లను అధికంగా నెలకొల్పి, రైతులకు అధిక సహాయం చేయాలని యూనియన్ బ్యాంకుని కోరారు. ముఖ్యంగా ప్రతి రైతుకు ఋణసహాయాన్ని అధికం చేయాలని విజ్ఞప్తిచేశారు.

తొలుత శ్రీ వీరయ్య చౌదరి స్వాగతం చెప్పారు.

శ్రీ ఎస్. వెంకటస్వామి, శ్రీ వి. లక్ష్మీనారాయణ, ప్రతి రైతుల తరపున శ్రీ గట్టాకు స్వాగతవాక్యాలు పలుకుతూ మాజీ ఎం. పి. శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రసంగిస్తూ, ప్రతి రైతుల వ్యవసాయం ఖర్చులు అధికంగా పెరిగాయని, ప్రస్తుతం ఎకరానికి 750 రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు బ్యాంకులు ఋణాలు మంజూరు చేస్తున్నదని, అది సరిపోదని దానిని కనీసం రెండు వేల రూపాయల వరకు పెంచాలని కోరారు.

శ్రీ కన్నెగంటి హనుమంతరావు మాట్లాడుతూ, నేడు ప్రకాశం జిల్లాలో "తెల్లవిప్లవం" జరుగుతున్నదని, దాని అభివృద్ధికి, ఒక ప్రణాళికవుంటే అధికదాన్యమంచి రైతు బయటపడగలడని అన్నారు. ప్రతిరెండేళ్ళకు పంట మార్చుకుండాలని, అందుకుగాను రైతులలో ప్రచారంచేయాలని ఆయన సూచించారు.

శ్రీయుతులు కె. వి. సత్యనారాయణ, తలిపెట్టి వెంకటేశ్వరరావు, ఎం. అమ్మయ్య కాటన్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. కోటేశ్వరరావు, రైతుల ఇబ్బందులను వివరించి, బ్యాంకు అధిక సహాయం పెంచాలనికోరారు.

శ్రీ కొల్లా మన్నారావు వందనసమర్పణ చేశారు.

శ్రీ జాగర్లమూడి శ్రీకృష్ణమూర్తిబాబు అధ్యక్షతన ఈ రైతు మహాసభకు ఏర్పాట్లు చక్కగా జరిగాయి.

రైల్వేసిబ్బందిపట్ల ప్రభుత్వం హింసాయుత వైఖరి

జాతీయ కార్యాచరణ సంఘం ఆరోపణ

న్యూఢిల్లీ, మే 20— వీలైనన్ని పద్ధతులతో సమ్మెను ఉపసంహరణ చేయడం కంటే రైల్వే ఉద్యోగులకు వేరుమార్గంలేదని రైల్వే కార్మికోద్యమ కార్యాచరణ జాతీయ సమన్వయ సంఘం నేడు స్పష్టంచేసింది.

సమ్మె 13 వ రోజున కమిటీ సమావేశమై "అణచివేతలో నూతన పద్ధతులను" ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆరోపించింది.

తూర్పు, పశ్చిమ రైల్వేలలో పోలీసులు రైల్వే కార్మికులు ఎక్కడ వున్నా గాలించుతున్నారని; వారి నివాస, వారి కుటుంబాలపై హింసాయుత దోరణిలో వ్యవహరించుతున్నారని ఆరోపించింది.

నిక్సన్‌చే రాయబార పదవుల విక్రయం

వాటర్‌గేట్ స్పెషల్ ప్రాసిక్యూటర్‌చే దర్యాప్తు

వాషింగ్టన్, మే 19— రాయబార పదవుల "అమ్మకంలో" అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్‌కు, ఆయన సహాయకులకు గల పాత్ర గురించి వాటర్‌గేట్ ప్రాసిక్యూటర్ లీన్ జవారిస్కీ దర్యాప్తు జరుపుతాడు.

లక్సెంబర్గ్‌లో ప్రస్తుత రాయబారి మిచెల్ రన్‌వర్క్‌వితోపాటు పలువురు రాయబార పదవులకోసం రిపబ్లికన్ పార్టీకి పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చినట్టు వాటర్‌గేట్ దర్యాప్తుసంఘం భావిస్తున్నది.

మిగిలిన ముగ్గురు జనరేళ్లలో మాజీ అమెరికా రాయబారి డాక్టరు రోబెర్ట్. ట్రినిడాడ్ మాజీ రాయబారి, స్పెయిన్‌లో రాయబార పదవికి మొదటి అభ్యర్థి కార్నెలియస్ వైట్‌వే.

వైట్ హౌస్ ఎయిడ్స్ జరిపిన అక్రమ తర్యాల గురించి ప్రెసిడెంట్ నిక్సన్‌కు తెలుసునని, ఇప్పటివరకు నాలుగు వేలుల కన్న అమెరికా ప్రతినిధుల సభ జరిపినట్టి కమిటీ నూచించింది.

అయితే అందులో నిక్సన్ పాత్ర వున్నట్లు సాక్ష్యాధారాలు లేవనికూడా పేర్కొన్నది.

ఒక్కసారి అందజేసిన 19 వేలులో కమిటీ ఇప్పటికి నాలుగు వేలు లు విన్నది, ఈ కొత్త పథకాలు వున్నట్లు సాక్ష్యాధారాలు లేవనికూడా పేర్కొన్నది.

"బెరూబారీ ప్రాంతం ఇండియాలోనే వుండాలి"

బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఒప్పందం వివరాలు

న్యూఢిల్లీ, మే 20— చిరకాలం వివాదాస్పదంగావున్న బెరూబారి ప్రాంతం ఇండియాలోనే వుంటుంది. కాగా, దీనికి బదులుగా, దహగ్రాం, అంగార్‌పోటా ప్రాంతాలు, బంగ్లాదేశ్‌లో వివిధ్యోటోతో దహగ్రాం కలిపేందుకు అనువుగా కొంత క్రింద కొంత ప్రాంతం బంగ్లాదేశ్‌కు అప్పిస్తాయి.

ఇండియా-బంగ్లాదేశ్‌ల మధ్య ఇటీవల జరిగిన సరిహద్దు గురించి ఒప్పందంలో ఈ విధమైన ఏర్పాటువుంది. ఒప్పందం పూర్తి వివరాలను పన్ని విడుదల చేశారు.

ఇదు పక్షాలకు న్యాయం కలిగే విధంగాను, ఆ ప్రాంతాల ప్రజలకు బాధ్యతైనంగా తక్కువ ఇబ్బంది కలిగేవిధంగాను, సరిహద్దులు తేలికగా అవగాహనం అయ్యేందుకు వీలుగాను ఒప్పందాన్ని యిరువురూ రూపొందించారు.

ఎంత కాలంగా ఆచరిస్తున్నంగా వున్న సరిహద్దు పనుల్లను కాకుండా సరిచేయడంలో ఈ ఒప్పందం గొప్ప విజయంగా పేర్కొనబడింది. ఇండియాలో వున్న బంగ్లాదేశ్ లంకలు, బంగ్లాదేశ్‌లోని ఇండియా లంకలు పరస్పరం పత్యరం మార్చిడికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తున్నది. అధికారుల లెక్కల్ప్రకారం బంగ్లాదేశ్‌లో 125 ఇండియా లంకలు, ఇండియాలో 75 బంగ్లాదేశ్ లంకలు వున్నాయి.

బంగ్లాదేశ్ ఆవరణలకు ముందు సరిహద్దు రాకి అంటికానివిగా పరిణమించిన ఈ పనుల్లను, ఇప్పుడు రెండు దేశాల మధ్యగల స్నేహసంబంధాలను మనసులో వుంచుకుని రాజీ దృక్పథంతో పరిష్కరించుకోవడం జరిగింది.

ఈ లంకల మార్చిడివల్ల బంగ్లాదేశ్‌కు అదనంగా లభించే ప్రాంతానికి పరిహారాన్ని ఇండియా కోరలేదు. ఈ ఒప్పందం ప్రకారం త్రిపుర బంగ్లాదేశ్ సరిహద్దులో గల లతిల్లా ఇండియాకు రాగా, దుమబారి బంగ్లాదేశ్‌కు చెందుతుంది.

ఒప్పందంలోని మరొక విశేషం, మహోరీ, పెన్సు నదుల పొడుపున ప్రవాహం మధ్యగా సరిహద్దును గుర్తించడం. ఇందువల్ల రెండు దేశాలకు ఎల్లప్పుడు విడి లభిస్తుంది.

బదలాయింపు జరిగిన ప్రాంతాల ప్రజలు, ఆ యా దేశాల ప్రజల పొడుగునా పరిగణించడానికి, సరిహద్దులలో శాంతియుత పరిస్థితులు నెలకొల్పడానికి రెండు దేశాలు అంగీకరించాయి.

సెవెగల్ ప్రెసిడెంట్, ప్రధానిఇందిర చర్చలు

శ్రీనగర్, మే 19— ఇండియా, సెనెగల్ దేశాలమధ్య వ్యవసాయాలు చేకూర్చుగల సమస్యలు, సమ్మె అంతర్జాతీయ సమస్యలపై ప్రధాని శ్రీమతి ఇందిర, సెనెగల్ ప్రెసిడెంట్ లియోపోల్డ్ సెంఘోర్ నేడిక్కడ మూడు గంటల సేపు తర్చలు జరపాలని అధికారప్రతినిధి ఒకరు చెప్పారు.

నేటి ఉదయం జరిగిన తర్చలు రెండుగంటలు జరగవలసివుంది. అయితే గంటసేపు పొడిగించారు. తర్చలు రేపుకూడా జరుగుతాయని ఆ ప్రతినిధి చెప్పారు. అయితే తర్చలలో స్పష్టంగా ఏ అంశాలపై ప్రస్తావన వచ్చింది వివరాలు ఆయన తెలియజేయలేదు.

తర్చలలో శ్రీమతి ఇందిరాగాంధితోపాటు విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీడి. కె. బారువా, విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ విదేశాంగ శాఖ అధికారులు, ప్రధాని సచివాలయం అధికారులు కూడా వున్నారు.

కొత్త పథకాలతో ఆదాయం అంచనాల దాఖలు

జూన్ ఒకటినుంచి అమలు

న్యూఢిల్లీ, మే 19— 1974-75అదాయం అంచనాలకు సంబంధించిన కొత్త పథకాలు జూన్ మొదటి తేదీనుంచి అమలులోకి వస్తాయి. అంతకుముందు ఏడాదికి సంబంధించిన ఆదాయం రిటర్నులకు కూడ ఈ పథకాలు మాత్రమే ఉపయోగించాలి.

1973-'74 ఆదాయం తర్చలలోని కొన్నిమార్పులకు అనుగుణంగా సవరించిన కొత్త పథకాలు మార్చిలోనే ఇవ్వబడినవి. ఈ కొత్త పథకాలు వున్నాయి.

ఇండియా అణు పరీక్షపట్ల పాక్ ప్రధాని భుట్టో అక్కసు

న్యూఢిల్లీ, మే 19— ఇండియా అణుశక్తి పరీక్ష జరిపిన అనంతరం ఉపఖండంలో భారతదేశం పెత్తనాన్ని పాకిస్తాన్ అంగీకరించబోదని ప్రధాని భుట్టో నేడు వ్యాఖ్యానించారు.

లాహోర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఇండియా పెదరింపులు" ఎదుర్కొనడానికి చేస్తున్న రాజకీయ కృషికి పాకిస్తాన్ వ్యతిరేకిస్తుందని కూడా అనినట్టు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

"కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం సంతాన్ని బాధపడ పాకిస్తాన్ వదులుకోబోదు. ఉపఖండంలో ఇండియా పెత్తనాన్నికూడా సహించబోదు" అని ఆయన పెదరించారు.

ఇండియాపట్ల కలిగిన "అణుశక్తి ప్రమాదం" గురించి ప్రస్తావిస్తూ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంగారికి తుదిదిన పెదుకోవలిసోయిందని భుట్టో అన్నారు.

చైనా వార్తాసంస్థ వైఖరి

హాంగ్‌కాంగ్, మే 19— మాస్కోలో అణుశక్తి పరీక్ష వార్తను చైనా అధికార వార్తాసంస్థ క్లుప్తంగా భారత అణుశక్తి సంస్థ ఇండియా అణుశక్తి పరీక్ష జరిపినట్టు చిన్న చేసిన ప్రకటనను ఎలాంటి వ్యాఖ్యలేకుండా నేడు చైనా వార్తాసంస్థ వెల్లడిచేసింది.

మాజీ సైనికుల ఉపాధికల్పనకు కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, మే 19— మాజీ సైనికులకు ఉపాధికల్పన అవకాశాలు ఎక్కువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మూడవ తరగతి, నాలవతరగతి ఉద్యోగాలలో 10 శాతం స్థానాలు వారికి ప్రభుత్వం రిజర్వు చేసింది.

నాల్గవ తరగతి ఉద్యోగాలలో చేర్చుకోడానికి మాజీ సైనికులకు విద్యార్హతల విషయంలో కొంత సడలింపును అనుమతించడం జరుగుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలియచేశాయి.

ఇంతేగాక, ప్రభుత్వ సంస్థల బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం క్రింద వున్న ప్రభుత్వసంస్థలలో మూడవ తరగతి ఉద్యోగాలలో 17½ శాతం, నాల్గవ తరగతి ఉద్యోగాలలో 27½ శాతం మాజీ సైనికులకు రిజర్వుచేయాలని ఆదేశాలు పంపించింది.

ఇదే పద్ధతిలో మాజీ సైనికులను చేర్చుకోవాలని జాతీయం చేసిన బ్యాంకులను కోరుతూ పత్రికాప్రకటనకూడా జారీచేశారు.

అణుపరీక్ష పట్ల ఆచార్య వినోబా వైఖరి

వార్ధా, మే 19— "భూమి మంచి గ్రహాలకు నేను విజయవంతంగా యాత్ర ముగించుకు వచ్చిన తర్వాత ఇండియాను అభినందిస్తాను" అని ఆచార్య వినోబాభావే భారత దేశం జరిపిన తొలి అణుపరీక్షపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు, గంజిదగ్గర వస్త్రీంతడపడికి కూడా ఉపయోగించవచ్చునని ఆయన అన్నారు.

వార్తలలోని వ్యక్తి

అణుశక్తి సంఘం అధ్యక్షుడు

శ్రీ హెచ్.ఎన్. సేత్నా

మొన్న బహుశా రాజస్థాన్‌లో ఒకచోట అణుశక్తి ప

వృత్తి విద్యాభివృద్ధికి జాతీయమండలి ఏర్పాటు

ఢిల్లీ సమావేశంలో ప్రభుత్వానికి సూచన

న్యూఢిల్లీ, మే 20— వృత్తివిద్యకు రాష్ట్ర స్థాయిలో బోర్డులు లేక కౌన్సిళ్ళు కేంద్ర స్థాయిలో ఒక జాతీయ మండలి ఏర్పాటుచేయాలని పాంతేక విద్యకు చెందిన అఖిలభారత కౌన్సిల్ మొన్న ఇక్కడ జరిగిన తన ముగింపు సమావేశంలో ప్రభుత్వానికి విన్నవించింది.

వృత్తివిద్య పాంతేక విద్యకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలను సమీక్షించి వాటిని సమన్వయపరచడానికి వాటి మధ్య బలమైన బాంధవ్యం కుదర్చడానికి ఈ కౌన్సిల్ తోడ్పడగలవన్న అభిప్రాయాన్ని సమావేశం వ్యక్తపరచింది.

పాంతేక విద్య, వృత్తి విద్య, సాధారణ విద్యలలో తగిన మార్పులు చేసి కొనడానికి వీలు కలిగించేదిగా వృత్తి విద్యా కార్యక్రమం వుండాలని సమావేశం సూచించింది.

ఈ కోర్సులలో చేరినవారికి చేరిన విద్యార్థులు తమ శిక్షణ పూర్తి దశ లో చెందిన డిగ్రీ డిప్లొమా కోర్సులలో చేరడానికి అవకాశం కల్పించాలని సూచనలో పేర్కొన్నది.

ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజీల లేదా వ్యక్తి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వానికి తగు సలహాలు ఇవ్వడానికి కేంద్ర సలహాసంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

పోచంపాడు ప్రాజెక్టుకు గోదావరి నీరు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మే 20 — పోచంపాడు ప్రాజెక్టు క్రింద పాత పెంపుదలవల్ల అందనీ అన్ని క్రింద ఉన్నదని. అయితే, గోదావరి నదీజలాల వివాదంపై ట్రిబ్యునల్ తీర్పువల్ల పరిస్థితి ఎమీ చేయటానికి వీలు లేదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు మొన్న ఇక్కడ చెప్పారు.

మొన్న ఇక్కడ జరిగిన గోష్ఠిలో చేసిన వాడనకు ఆయన దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

పోచంపాడు వద్ద 260 కోట్ల కోటి మనుషులు నీరు నిలుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని. కాని 60 కోట్ల కోటి మనుషులకు మాత్రమే ఆ పాత్రలు అమరుతుండగలుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రీ హెల్త్ ఇన్‌స్పెక్టర్ల సంఘం

తణుకు, మే 20— రాష్ట్రీ హెల్త్ ఇన్‌స్పెక్టర్ల సంఘం మూడవ కార్యవర్గానికి ఈ క్రింద వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు: శ్రీ పి. వీరాస్వామి (నెల్లూరు). కార్యదర్శి శ్రీ ఎమ్. మల్లయ్యయ్యు.

ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్రీ హెల్త్ ఇన్‌స్పెక్టర్ల సంఘ సర్వసభ్య సమావేశంలో సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తదుపరి సమావేశ నిర్ణయాల అమలుకు గాను ప్రభుత్వానికి విన్నపాలు సమర్పించడానికి ఈ సంఘ నిర్వాహకులు కృషి చేయడానికి నిశ్చయించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కరవాడ్లు మరియు భవనముల శాఖ
చీఫ్ ఇంజనీరుగారి కార్యాలయము
హైదరాబాద్—500004

టెండరు నోటీసు

నెం. 19942/T3/TA1 /74
తేదీ: 18-4-74

విషయము: నెం. 8 కె.ఎమ్.ఎస్. రోడ్డుపై రెవెర్ కాంగ్రీట్ బిడుల కొరకు ఎం. 12/11-12 వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణము

పడమట్కా రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఆ పోటీలు చేయుట. పై పేర్కొన్న టెండరు నోటీసు నెం. 19942/T3/TA1/74 తేదీ 4-3-74 పాక్షికముగా మార్చుచేయుచు ఈ క్రింది తెలుపబడిన వివరముగా సవరణ చేయవలసినది.

టెండరు ఫారములకొరకు దరఖాస్తు పెట్టు అఖరు తేదీ 5-6-74 టెండరు ఫారములు అమ్మబడు తేదీలు 20-6-74 నుండి 24-6-74 వరకు.

టెండర్లు తీసుకొనబడు అఖరు తేదీ 10-7-74 మిగతా నిబంధనలలో ఎట్టి మార్పులు లేవు.

కె. కృష్ణమోహన్‌రావు,
చీఫ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
కరవాడ్లు మరియు భవనముల శాఖ
హైదరాబాద్.

వర్గీకృత ప్రకటనలు

జ్యోతిషము

మీ జీవిత రహస్యములకు. ప్రఖ్యాత జ్యోతిస్సాముద్రికులు ప్రొఫెసర్ పి యస్. రావ్ గారిని సంప్రదించండి.
క్యాంపు: టూరిస్టు హోమ్, పాలకొల్లు.

పేర్లు మార్పు

30-7-73న విశ్వ హిందూ పరిషత్ చే హిందూ మతములో చేరిన డి. శివరత్నం డి. జి. కిరణ్‌గా, ఎ వెంకటరాజు ఎ. రాగరాజుగా, జి అల్ఫ్రెడ్ జి. రాజేశ్వరరావుగా, ఎం. రయ్య ఎం. రామకృష్ణగా పేరు మార్చుకొని ప్రకటించడమైనది.

సౌత్ ఈస్ట్రన్ రైల్వే

కొన్ని రైళ్ళ పునరుద్ధరణ

అత్యావశ్యకంగా రద్దు చేయబడిన 45 Up/46 Dn. హౌరా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, 34 Up/33 Dn విలాస్‌పూర్—ఇండోర్ పాస్ట్ పాసెంజరు మరియు 87 Up/88 Dn జాజ్పూర్—వాల్టా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, వాటి మామూలు రూటులో అమలులోవున్న టైంటేబిలులోని టైమింగులు ప్రకారం పునరుద్ధరించబడినవి. 313 Up/314 Dn. హౌరా—గోమోహ పాసెంజరు రైళ్ళు కూడ హౌరా మరియు అట్రాల మధ్య పునరుద్ధరించబడినవి.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

'స్థానిక అభ్యర్థి' నిర్వచనం

ప్రభుత్వానికి తెలంగాణా హక్కుల రక్షణ కమిటీ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 20— తెలంగాణా ప్రాంతం ప్రజల హక్కులను కాపాడడానికై శ్రీ పి. ప్రేమానంద్ అధ్యక్షతన ఇటీవల తెలంగాణా హక్కుల రక్షణ కమిటీ ఏర్పాటైనది.

కమిటీ అధ్యక్షులు శ్రీ ఆనంద్ విన్న ఇక్కడ మాట్లాడుతూ పట్నూత్ర పథకం గురించి ప్రస్తావించి దానిలో పేర్కొన్న స్థానిక అభ్యర్థి గురించి సరియైన నిర్వచనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

పట్నూత్ర పథకం ప్రకటించిన తరువాత తలెత్తిన సమస్యలు, ఇబ్బందుల గురించి ఆయన వివరించి దాని నివారణకు ప్రభుత్వం పత్రికాముఖంగా తీసుకొనవలసిన ఇటీవల ప్రకటించిన పట్నూత్ర పథకాన్ని రాష్ట్ర ప్రజలు తిరస్కరించిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. దీని అన్నిటి దృష్ట్యా రాష్ట్రాన్ని విభజించి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయడం అవసరం అని, అందుకు ప్రభుత్వం తగు తర్వాత తీసుకునే నేటి చూడాలని కోరుతున్నారు.

వెనుకబడిన కులాల విద్యార్థుల స్కాలర్‌షిప్ పథకం వివరాలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, మే 20— వెనుకబడిన తరగతులకు జాతీయాలు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరుచేయడానికి ఒక్కే కేంద్ర పథకం కింద స్కాలర్‌షిప్‌లకోసం దరఖాస్తులు పెట్టే విద్యార్థుల తలిదండ్రుల వార్షిక ఆదాయం 3600 రూపాయలకు మించకుండా వుండాలి. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల కుటుంబ సంవత్సర ఆదాయం 1500 రూపాయలకు మించకుండా వుంటే వారు కూడా ఈ స్కాలర్‌షిప్‌లు పొందడానికి అర్హత కలిగివుంటారు.

హైదరాబాదు, సికింద్రాబాదు, గుంటూరు, కర్నూలు, విశాఖపట్నంలలోని గుర్తింపబడిన అనుబంధ హాస్టళ్ళలోవుండే కాలేజీ విద్యార్థులకు నెలకు 50 రూపాయల చొప్పున 9 నెలలవాటు బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చులక్రింద స్కాలర్‌షిప్‌లు మంజూరు జరిగాయి. ఇతర ప్రాంతాలలోని గుర్తింపబడిన అనుబంధ హాస్టళ్ళలో వుండే విద్యార్థులకు నెలకు 40 రూపాయల చొప్పున 9 నెలలవాటు రిసిడెన్షియల్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని.

గుర్తింపబడిన అనుబంధ హాస్టళ్ళలో వుండే హైస్కూలు విద్యార్థులకు నెలకు 20 రూపాయల చొప్పున 10 నెలలు బోర్డింగ్ లాడ్జింగ్ ఖర్చులు మంజూరు చేయడం.

వెనుకబడిన తరగతుల జాబితాలో పేర్కొనబడిన కులాలకు చెందిన విద్యార్థులకు అదనపు తరగతులు చదివి పోస్టుగ్రాజ్యుయేట్ వరకు కోర్సులవరకు స్కాలర్‌షిప్ మంజూరు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రాష్ట్ర స్కాలర్‌షిప్‌ల పథకం క్రింద ప్రతి కోర్సుకు నిర్దేశించబడిన వివిధ రేట్ల ప్రకారం పెట్టే ఎక్కువలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రిసిడెన్షియల్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరుగుతుంది.

కేంద్ర ఉద్యోగులతో సమానంగా వేతనాలు

రాష్ట్ర ప్రభుత్వ డ్రయివర్ల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, మే 20— కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు ఇస్తున్న వేతనాలు తమకు కూడా ఇవ్వాలని ప్రభుత్వ డ్రయివర్ల కేంద్ర సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎం రసూల్ ప్రభుత్వానికి విన్నవించారు.

గత మూడు మాసాలుగా కనీవినీ ఎరుగని విధంగా పెరుగుతున్న ధరలవల్ల ఉద్యోగి జీవన స్థితి పూర్తిగా దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

డ్రయివర్లకు తమిళనాడు ప్రభుత్వం రు. 200. కేంద్ర ప్రభుత్వం, కెరళ ప్రభుత్వం రు. 196 చొప్పున ఇస్తున్నారు. అందరికన్నా ఉత్తమ 80 రూపాయలు మాత్రమే వెల్లిస్తున్నదని ఆయన అన్నారు.

75 వేల విలువగల ధాన్యం దగ్ధం

తిరుచినాపల్లి మే 20— పశ్చిమగోదావరి ప్రభుత్వం గిడంగిలో మొన్న పెద్ద అగ్నిప్రమాదం జరిగింది. దాదాపు 75 వేల రూపాయల విలువగల గోధుమ, బియ్యం బస్తాలు బూడిదపాలైనాయి.

అగ్నిమాపక దళాలు దాదాపు ఎనిమిది గంటలపాటు మంటలతో హోరాహోరీగా పోరాడి వాటిని అదుపులో పెట్టినట్లు తెలుస్తున్నది.

కల్లు దుకాణాల కౌలుకై గీత కార్మికుల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 20— రాష్ట్ర గీత కార్మికుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. రామారావు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు పంపిన సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో రాష్ట్రంలోని గీత కార్మికుల దీనస్థితులు మెరుగుపర్చడానికై గీత కార్మిక సహకార సంఘాలకు కల్లు దుకాణాలు కౌలుకు యివ్వాలని కోరారు.

నెల్లూరునుంచి దూరపు ప్రయాణీకులకు అదనపు బస్సులు

నెల్లూరు, మే 20— రైల్వే ఉద్యోగుల సమ్మె దృష్ట్యా దూరప్రయాణీకుల పట్టణాలు వద్దుకాలు చేయడానికై ఇక్కడినుంచి మద్రాసు, హైదరాబాదు నగరాలకు తదితర ప్రాంతాలకు అదనపు బస్ సర్వీసులను ఏర్పాటుచేసినట్లు నెల్లూరు కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య తెలియజేశారు.

రైల్వే సమ్మెపట్ల ప్రజలలో అధికసంఖ్యాకుల వైముఖ్యం

ఆంధ్ర విశ్వవిద్యాలయం సర్వేలో వెల్లడి

విశాఖపట్నం, మే 20— రైల్వేసమ్మె సహేతుకంకాదని ప్రజలలో అధిక సంఖ్యాకులు అభిప్రాయ పడుతున్నట్లు ఇక్కడ జరిగిన సర్వేవల్ల తేలింది. 101 మందిని రైల్వే సమ్మె గురించి అభిప్రాయ సేకరణ జరపగా, 55 మంది సమ్మె సహేతుకమైనదికాదని తేల్చిచెప్పారు. 46 మంది రైల్వే ఉద్యోగుల సమ్మె పట్ల సానుభూతి తెలియచేశారు.

విద్యార్థులు, వ్యాపారులు, కూలీలు, చిన్న రైతులు, ఉద్యోగులు, గృహిణులు వంటి వివిధవర్గాల ప్రజలనుంచి ఈ అభిప్రాయ సేకరణను ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించింది.

ఈ సర్వే ప్రకారం, 54 శాతం మందికి సమ్మె గురించిన మొత్తం సమాచారం తెలుసుకోగా, సదరంత రెండువంతుల మందికి రైల్వే ఉద్యోగుల కోర్కెలు ఏమిటో, వాటిపై ప్రభుత్వ వైఖరిఏమిటో తెలియదు. రైల్వే సమ్మె దానికి సంబంధించిన సమస్యల పరిజ్ఞానం రైతులు, స్వంత జీవనోపాధిగల వ్యక్తులు, చిన్న వ్యాపారస్తులలో స్వల్పంగా వున్నట్టు వెల్లడయినది.

సమ్మె గురించి క్షుణ్ణంగా తెలిసిన వారిలో 53 శాతం మంది. రైల్వే ఉద్యోగుల కోర్కెలలో కొన్ని మాత్రమే సహేతుకమైనవిగా పేర్కొన్నారు. అభిప్రాయ సేకరణ జరిపిన 101 మందిలో 72 మంది బోనస మంజూరువల్ల వైముఖ్యం తెలిపారు. సమ్మె సహేతుకమేనని అంగీకరించిన వారిలోనుంచి కూడా బోనసకు వ్యతిరేక వ్యక్తమైంది.

వ్యాపారస్తులు, స్వయంగా జీవనోపాధి పొందుతున్న వ్యక్తులు రైల్వేసమ్మె వల్ల నష్టపోతూ లెవల్లు సర్వేలో పేర్కొన్నారు.

ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకోర్కెలను పస్తుతించినట్టయితే తగినన్నుంచవలసిన పరిణామం ఏరకం పెరగడం జరుగుతుందని కూడగాయల వర్తకులు ఒకరు భయాందోళనలు వ్యక్తంచేశారు. ఎక్కడంగం పరిక్రమల ఉద్యోగులకు లాభనష్టాల ప్రసక్తి లేకుండా బోనసు ఇచ్చిన పరిణామాన్ని ప్రభుత్వం యిప్పుడు ఎదుర్కొంటున్నదని ప్రమాణ వాణిజ్యవేత్త ఒకరు అభిప్రాయపడ్డారు.

రైల్వే కార్మికులకు అధికంగా ఉద్యోగులమంటి మద్దతువ్యక్తంకాగా, గృహిణులు చిన్నవ్యాపారులు వృత్తిదారులలో ఈ విషయమై విభిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి.

బ్యాంకి ఉద్యోగికి బోనసు అలించినపుడు లోకోమనిషులకు యివ్వరాదుఅని జిల్లా సచివాలయ ఉద్యోగి ఒకరు ప్రశ్నించారు. ప్రభుత్వం దరఖాస్తు అడుగు చేయగలిగితే ఉద్యోగులు అధిక వేతనాలు కోరవలసిన పనిలేదు అని మరొకరు వ్యాఖ్యానించారు.

రైల్వే ఉద్యోగుల కోర్కెలపట్ల తమకు సానుభూతి వున్నప్పటికీ, సమ్మెకు దిగిన సమయం కాదని, అయితే సమ్మెకుదిగిన ఉద్యోగుల నాయకులను పనిచేసే దోరణి చేపట్టడం ప్రభుత్వానికి భావ్యంకాదని విద్యార్థి ఒకరు అన్నారు.

లక్షలాగే అతనిని ఈ విషయమై అభిప్రాయం కోరగా, ఒక కార్మికుడుగా, సాటి కార్మికుడికి సానుభూతి, మద్దతు తెలపగలనని అన్నాడు.

ఒక లక్ష విలువగల ఆహారధాన్యాల స్వాధీనం

కోవూరులో నిఘా విభాగం అధికారుల చర్య

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

నెల్లూరు, మే 20 — నెల్లూరు జిల్లా కోవూరు వద్ద వున్న ఒక బియ్యం మిల్లుపై నిఘా విభాగం కాలా ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. ఎల్. నారాయణరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. జగన్నాథరెడ్డి, ఇతర సిబ్బంది గత 16వ తేదీన దాడిచేసి 323 బస్తాల బియ్యం, 122 బస్తాల మరకలు, 1206 బస్తాలధాన్యం, ఆహార ధాన్యాల కంట్రోలు ఉత్తర్వులకు వివిధ నిబంధనలను పుల్లంపించినందున స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 103 వేల రూపాయలు వుంటుందని అంచనా వేశారు.

ఈ సందర్భంగా మిల్లు యజమానికి, ఆహార ధాన్యాల కోటా వ్యాపారస్తులను ఇద్దరిని అరెస్టు చేశారు. సరిపోయినమేరకు గ్రామీణులకు గాను, వసతులు కొనడానికి వచ్చిన రైతులగా అక్కడివున్న చేదినంచి బెడ్‌షీట్‌వల్ల అనుమానిస్తున్నారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హిందూపురంలో హత్య

హిందూపురం, మే 20— ఇటీవల పెనుకొండ రోడ్డు ప్రక్కన పెన్నాకు ముద్దుకాల్వ ప్రక్కన అజ్ఞాత వ్యక్తి పరిణించి వుండగా పోలీసులు కనుగొన్నారు.

మృతుని నోటిని చిగింది. కాళ్ళు చేతులు మెడికి తాడు తాడ్సి హంతకులు అతని దగ్గర వున్న డబ్బును అపహరించినట్టు తేల్చినది. తలకు గాయం తగిలి పెద్దమ్మనాటికి, రక్తపు వారి పరపింపజూస్తి.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.15 ఈ పాట వేదుకుందాం 8.20 ఏ. కుప్పుస్వామి: వయొలిన్, పుద్దా సుబ్బారావు: మృదంగం, మ॥ 1.10 చిత్ర సీమ, 1.30 ఆనాటి హిందూ వ్యవసాయ, రామమోహనరావు మీద ప్రభావం. ప్రసంగం, సా॥ 7.15 సమ్మరణ విశ్రాంతి పద్యములు, పరిచయం. 8.30 మీరు కోరిన పాటలు,

హైదరాబాద్—బి

మ॥ 2.00 చోటేఖాన్: తబ్లా. 2.20 పిర్కిగారే. 2.30 విలాయత్ హుస్సేన్‌ఖాన్. సా॥ 5.30 హిందూస్థానీ సంగీతం. 6.45 పిర్కిగారే. 6.40 రాజా రామమోహన్‌రాయ్ ఆంగ్లంలో ప్రసంగం. 7.20 చిత్రసీమ. 7.50 ఇతర రాష్ట్రాల పర్యటనలో అనుభవాలు 8.35 ప్రాచీన సంగీతం: డబ్ల్యు. ఆర్. మదీలికర్, రాజాల్ మెహతా బృందం.

మద్రాసు—ఎ

ఉ॥ 6.15 వోలేటి వెంకటేశ్వర్లు, అయిబూర్ కృష్ణన్. 7.25 జి. వి. దేవి, టి. కె. రాధ, కె వీరమణి. 7.45 టి. బృందా, టి. వేగవాహిని, టి. శేషులు: వయొలిన్. కొయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం. 9.04 చిత్రగానం. మ॥ 12.04 లాల్గుడి ఎస్. అలమేలు: వయొలిన్. 12.50 పి. లీల. 1.30 వి. ఎస్. రాజ్యలక్ష్మి. వి. ఎస్. జయలక్ష్మి. సా॥ 5.04 తిరుగోకరం ఎస్. రామచంద్ర అయ్యర్: వీణ. 6.05 చిత్రగానం.

మద్రాసు—బి

ఉ॥ 7.45 టి. సూర్యకుమారి, సా॥ 4.15 అటవజమీన్. 5.50 హిందూస్థాన్ సంగీతం 6.30 అన్నదాత కరణంగా నీ: బాలికరణన: ఎస్. ఎస్. శ్యామసుందర్. 8.15 కిరణ్ బేదీ: వికార్. 9.15 స్పాట్‌లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

30 పోలీసు ఉద్యోగాలకు 900 దరఖాస్తులు

విశాఖ జిల్లాలో పరిస్థితి

విశాఖపట్నం, మే 20 — జిల్లాలోని 30 పోలీసు కాన్‌స్టేబుల్ ఉద్యోగాలకు దాదాపు 900 దరఖాస్తులు వచ్చాయి.

దరఖాస్తుదారులలో పెక్కుమంది గ్రాడుయేట్లు, ఇంటర్మీడియెట్స్, మెట్రిక్యులేట్స్ వున్నారు. ఆ ఉద్యోగాలకు కనీస అర్హత ఎనిమిదవ తరగతివరకుతదువుకు చేశారు.

దరఖాస్తులు పెట్టినవారిలో ఎక్కువమంది దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు. వారిలో 50 శాతానికిపైగా ఆ ఉద్యోగాలకు కారీకరంగా అనర్హులని తెలుస్తున్నది.

ఆ దరఖాస్తులలో 250 దరఖాస్తులను ఎన్నికచేయడం జరిగిందని. వారినుంచి అభ్యర్థులను ఎన్నుకొనడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు.

ధాన్యం ఉత్పత్తి పెంపుదలకు బోర్డు

యాజమాన్యం వ్యవహారాల భారతీయ సంస్థ సూచన

విశాఖపట్నం, మే 20— ధాన్యం, బియ్యం నిల్వలు అధికం చేయడానికి అవసరమైన విధానాలను, కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ధాన్యం బోర్డును ఏర్పాటు చేయాలని అహ్మదాబాద్‌లోని యాజమాన్యం వ్యవహారాల భారతీయ సంస్థ వ్యవసాయ యాజమాన్యంపై జరిపిన అధ్యయనంలో సూచించారు.

ఉత్పత్తి పెంపుదల కార్యక్రమాలు ప్రారంభించడం, వివిధ పరిశోధన సంస్థల నివేదికల సమన్వయ పరచడం, యూనిటు ఇతర ప్రభుత్వ సంస్థల వివరణకు బోర్డు బాధ్యత వహించాలని ఆ అధ్యయనంలో పేర్కొన్నారు. పేరణ ఎంపికం కార్యక్రమాలను సమన్వయ పరచడం కూడా ఆ బోర్డు బాధ్యతగా తెలియజేశారు.

డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ నూచించిన నిమ్మం విప్లవంకు ముందు అవసరాలను తట్టించడానికి ఆ బోర్డు కృషి చేయగలదని భావించారు.

శాసన మండలికి అభ్యర్థుల ఎన్నిక

బొబ్బిలి మునిసిపల్ చైర్మన్ అభినందన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

శ్రీకాకుళం, మే 20— వచ్చే మండలికి కాంగ్రెస్ అభ్యర్థులుగా బొబ్బిలి కుమార రాజాను, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి. శ్రీరాములు నాయుడును ఎన్నిక చేసినందుకు బొబ్బిలి మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పి. హెచ్. వెంకటరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. హెచ్. శ్యామలరావు ముఖ్యమంత్రిని అభినందించారు.

రాజమండ్రి చుట్టల కార్మికుల సమ్మె

రాజమండ్రి మే 20— రాజమండ్రి చుట్టల కార్మికుల సంఘానికి చెందిన సుమారు 800 మంది కార్మికులు. వారం రోజుల ఇచ్చారని, వెంటనే సెలవు అని కోరుతూ గత 17వ తేదీనుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

కాంతియాత పరిష్కారానికి చేసిన ప్రయత్నాలు విఫలమైనందున సమ్మె చేయవలసి వచ్చిందని సంఘ ప్రతినిధి చెప్పారు.

అమలాపురంలో "బ్లడ్ బ్యాంక్" ప్రారంభం

అమలాపురం, మే 20— వెంకట నరసు నర్సింగ్ హోమ్‌కు అనుబంధంగా "బ్లడ్ బ్యాంక్" లేబొరేటరీలను డాక్టర్ ఆర్. డి. ఓ. శ్రీ ఎ. ఎస్. లక్ష్మి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఆ నర్సింగ్ హోమును డాక్టర్ పి. వీరంజీవిరాజు అయిన సమీప పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.

శ్రీకాకుళంలో భావసార్ క్షత్రియ యువజన మండలి వార్షికోత్సవం

శ్రీకాకుళం, మే 20— స్థానిక మునిసిపల్ హైస్కూల్ తిలక్ హాలులో భావసార క్షత్రియ యువజన మండలి ప్రథమ వార్షికోత్సవం మొన్న జరిగినది. శ్రీ కంచాయతు మరి దివ అప్పాజీ పరిక అధ్యక్షత వహించారు.

సభలో శ్రీయుతులు గుజ్జు రుమందర రావు, పతంగి సోజోజీ, పత్యాల ప్రసంగించారు. కార్యదర్శి పత్యాల నివేదికను చదివారు.

తమ జాతికి గొప్పగా తెచ్చిన శ్రీయుతులు పతంగి వెంకోజీ, పి. గోపాలకృష్ణ, వెంకోజీ రావులను సన్మానించారు.

అక్షర పోటీలో నెగ్గిన బాలబాలికలకు యువకులకు బహుమతులు ఇచ్చారు.

హిందూపురంలో విఫలం

హిందూపురం మే 20— అనంతపురం జిల్లా హిందూపురం రైలు స్టేషన్ మధ్య హిందూపురం—గుంతకల్లు స్టాపింగ్. హిందూపురం—బెంగుళూరు సిటీ. సికిందరాబాద్—బెంగుళూరు బెంగుళూరు—సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లు విరామంగా నడుస్తున్నాయి.

ప్రయాణీకులు రైళ్ళను ఎక్కుతుంది లేకుండా ఉపయోగించుకొనడానికి రైలు స్టేషన్ పరిసరాలను స్థానిక పోలీసులు హోంగార్డులు కాపలాకాస్తున్నారు.

రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున, వివాహాది శుభకార్యాల సీజన్ అవడంవలన ఆర్. టి. సి. కంట్రాక్టు పద్ధతితో ప్రయాణీకులకు సర్వీసులు ఇస్తున్నారు.

ఆర్. టి. సి. బస్సులు మామూలుగా తిరుగుతున్నాయి.

రైల్వే కార్మికులకు మద్దతు

రాజమండ్రి, మే 20— ఎట్టి వరసులు లేని సంప్రదింపులను రైల్వే కార్మిక సంఘాలతో జరపవలసిన ప్రభుత్వాన్ని కోరుతూ మొన్న స్థానిక సుబ్రహ్మణ్య మైదానంలో పి.టి.టి.యు., ఎ.పి.టి.యు.సి. సంయుక్త ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభ ఏకగ్రీవంగా తీర్మానించినది. సభకు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

Mining and Allied Machinery Corporation Ltd.,
(A Govt. of India Undertaking)
DURGAPUR-10.

SHORT TENDER NOTICE No. LGW/ES/3/74.

Sealed tenders in triplicate are invited from experienced and resourceful Contractors of repute for the following works -

1) Handling, surface cleaning by sand blasting, painting erection and commissioning of Material handling, equipments like Stackers, Reclaimers, Shiploaders and Conveying system for Mormugao Port Trust.
2) Handling, surface cleaning by sand blasting and painting of structurals and components of material handling equipments like stackers, reclaimers, shiploaders and conveying system for Mormugao Port Trust.

Tender documents for the aoove works can be had from the Office of the Dy. Commercial Manager (P). Mining and Allied Machinery Corporation Limited, Durgapur-10, Dist, Burdwan, West Bengal, during usual office hours on any working day between 3rd of June 1974 and 26th of June 1974 on cash payment of Rs. 100/— (Rupees one hundred only) for serial number-1 and Rs. 50/- (Rupees fifty only) for serial number-2 respectively (non refundable). Cheques and postal orders will not be entertained towards the payment of the tender fee. Remittance by money orders will be acceptable provided the remittance together with full name and address of tho tendrer and the details of the tender paper desired, reaches the aforesaid office by 14th June, 1974. Earnest money @2% of the tender value must accompany with completed tender documents.

All tenders will be received by the Chief Engineer (P) MAMC Ltd., in his office at Durgapur-19, upto 3 PM on the 3rd of July 1974 and will be opened immediately thereafter in the presence of the attending tenderers.

The Corporation reserves the right to award the contract to more than the one tenderer or reject any or all tenders without assigning any reason thereof.

naa/MAMC

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సబ్జార్డినేటు జడ్జి కోర్టులో

O. P. NO. 5 OF 1974

పిటిషనరు: జొన్నలగెడ్డ విశ్వనాథం

VS

రెస్పాండెంట్లు: 1. జొన్నలగెడ్డ సూర్యనారాయణరావు
2. -డిటో- సుబ్బారావు

పై నెంబరులో ఈ దిగువ షెడ్యూలు దాఖలా కంపెనీలోయున్న రు. 4100-00 విలువగల షేర్లు 1-2-1967 నం॥ తేదీని లేటు జొన్నలగెడ్డ మల్లవరాజుగారు వ్రాసిన రిజిస్టరీ విల్లు రీత్యా పిటిషనరు క్లయిము చేయుచూ లెటర్సు ఆఫ్ అడ్మినిస్ట్రేషను కోరినందున ఎవరికైనను ఆక్షేపణ వున్నయెడల 18-6-74 నం॥ తేదీని పై కోర్టు ఎదుట హాజరు అయి తెలియచ్చుకొనవలెను. లేనిపక్షాన వక్షమందు విచారణ జరిపి తీర్మానింపబడును.

షెడ్యూలు

నెం.	షేర్లు	కంపెనీ పేరు	షేరు కిమ్మత్తు	మొత్తం విలువ
1.	140	సేండర్సు ఫార్మాస్యూటికల్స్ కలకత్తాలోని అసిసరీ షేర్లు	రు. 10	రు. 1400
2.	10	యూనియన్ డ్రగ్ కంపెనీ కలకత్తాలోని ప్రిఫరెన్సు షేర్లు	100	1000
	50	డిటో కంపెనీలోని అసిసరీ షేర్లు	10	500
3.	25	ఆంధ్ర ఫార్మాటికల్స్, రామవరప్పాడు విజయవాడలోని అసిసరీ షేర్లు	20	500
4.	70	తుస్టు కోసు ప్రొడక్టు, కారేపల్లి (గుంటూరుజిల్లా)లోని అసిసరీ షేర్లు	10	700
		మొత్తం —	రు	4100

అమలాపురం
తే. 30-4-74

ఎం. కె. గాంధి
పిటిషనరు అడ్వకేటు.

బొబ్బిలి మునిసిపాలిటీ టెండరు నోటీసు

1974-75వ సంవత్సరమునకు బొబ్బిలి పురపాలక సంఘ యాజమాన్యములోనున్న శ్రీ బొబ్బిలి రాజా మ్యూనిసిపల్ దారవు వంతలో (బుధవారం మాత్రమే) దమము వసూలుచేసుకొని హక్కును పొందుటకు ఈ క్రింద పదహరించిన ధరావత్తు సొమ్ము 1-6-74 తేదీలోగా మున్సిపల్ ట్రెజరీలో గాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని చెల్లించి, అదే తేదీ సాయంత్రం 4.00 గంటలలోగా టెండర్లు దాఖలు చేయుటకు కోరడమైనది. అదే రోజున టెండరు కమిషనరుగారిచేగాని, వారిచే అమర్తితమైనవారిచేగాని తెరవడమును. టెండరు షెడ్యూలు పొందు, నియమాలు ఆఫీసు వేళలలో రు. 2/- చొప్పున మున్సిపల్ ట్రెజరీలో జమకట్టి పొందవచ్చును. ధరావత్తు సొమ్ము కట్టిన రశీదు టెండరు ఫారంతో జతపర్చవలెను.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	డిపాజిటు చేయవలసిన మొత్తము	పని పూర్తి చేయు కాలం
1	కమీషనర్ క్వార్టర్సు నిర్మించుట	రు. 32,000/-	రు 1600/-	8 నెలలు
2	వాటరు

మరణం

షేక్ హుస్సేన్‌పీర్, జగ్గయ్యపేట

ది. 14—5—1974 వ తేదీన పరమపదించినారు.

దస్మా ది. 23—5—74 జగ్గయ్యపేటలో జరుగును.

ఇట్లు,
భర్త: షేక్ ఖాసింసాహెబ్, ఆలీ ఇండియా రేడియో, విజయవాడ.
కుమారుడు: షేక్ సుజాను, కోడలు: ఆషియాబేగం,
కుమారుడు: షేక్ హుమాం

అఖిల భారత పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు – మీరు బహుమతిని గెలుపొందగలరు.

సహాయమునకు 27 మొత్తంగలనమూనా.

8	7	12
13	9	5
6	11	10

మొదటిబహుమతి: ఒక రాజదూత్ మోటారు సైకిలు లేక టెలివిజన్ సెట్టు. 2వ బహుమతి: ఒక టేపురికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. 3వ బహుమతి: 100 టొయోటా జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వేవ్స్ ట్రాన్సిస్టర్సు ధర: రు. 275/-లో నగండ్రర. ప్రతి కుటుంబము నకు కనీసకాలపు బహుమతి. ప్రమోటర్ల తీర్మానం బాయైనది. 6 (ఆదు) నుంచి 14 (పదునాలుగు) వరకు గల అంకెలను విడువుగా, అడ్డంగా అయిమూలగా, ఎటుకూడినా మొత్తం 30 (ముప్పది) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై చార్టు గడులను పూరించాలి. ఎంట్రీలకు పాడా కాగి తము ఉపయోగించాలి. బహుమతి గెలుపొందినవారు బహుమతికి పంపించిన పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. వివరములకొరకు 45 పైసల స్టాంపులు పంపాలి

ఆఖరి క్లోజింగ్ తేదీ: 14-6-74 ఫలితం తేదీ: 16-6-74

DIRECTOR - CROWN AGENCIES (AJ-30)
P. O. Box No. 1186, DELHI-6.

సౌదీ అరేబియా, ఇండియాల మధ్య ఆర్థిక సహకారం

రియాద్‌లో శ్రీ ధార్ చర్చలు

న్యూఢిల్లీ, మే 20— ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ రియాద్‌లో మూడు రోజులు పర్యటించి మొన్న ఇక్కడకు తిరిగి వచ్చారు. ప్లానింగ్‌కు సంబంధించిన అంశాల గురించి ఆయన అక్కడ సౌదీ అరేబియా అధికారులతో చర్చలు జరిపారు.

ఎయే రంగాలలో ఆర్థిక, సాంకేతిక సహకారానికి అవకాశం కలదన్న విషయాల గురించి వారు చర్చించారు.

శ్రీ ధార్ రియాద్‌లో వుండగా సౌదీ అరేబియా రాజు ఫైసల్‌ను కలుసుకున్నారు. ఆయన సౌదీ అరేబియా వ్యవసాయ, ఆర్థిక మంత్రులతోను, ఇంకా ఉన్నతోద్యోగులతోను చర్చలు జరిపారు.

సౌదీ అరేబియా ప్లానింగ్ మంత్రి ఆహ్వానిస్తే పునస్కరించుకొని శ్రీ ధార్ రియాద్ సందర్శించారు.

వేరుశెనగ వాణిజ్యం

తమిళనాడు ప్రభుత్వ ఉత్తర్వుపై వ్యాపారవర్గాల విమర్శ

మద్రాసు, మే 20— వేరుశెనగ వాణిజ్యాన్ని క్రమబద్ధంచేస్తూ తమిళనాడు ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల వల్ల పరిస్థితి, దేశంలోని వాణిజ్యం పేలవంచిపోయిందని మద్రాసు అయిలు, నిత్యావసర సంఘం విన్న తెలియజేసింది.

ఆ ఉత్తర్వులవల్ల మార్కెట్టులో గందరగోళం, చిక్కులు కలిగాయని ఆ సంఘం చేసిన ప్రకటనలో పేర్కొన్నది

చౌకడిపోలద్వారా ఆహార ధాన్యాల సరఫరా తగ్గింపు

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిశీలన

న్యూఢిల్లీ, మే 20— ప్రభుత్వపు పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సప్లయి చేసే ఆహారధాన్యాల మొత్తాలను విశేషంగా తగ్గించే విషయమై కేంద్రప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది.

ఈ సంవత్సరారంభంలో వ్యవసాయ ధరల కమిషన్ తన నివేదికలో చేసిన సిఫారసు దృష్ట్యా ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తున్నది.

కొత్త గోధుమ విధానం కూడా ఇందుకు పరోక్ష కారణం కావచ్చు. సవరించిన గోధుమ విధానాన్ని అనుసరించినప్పుడు మార్కెట్లలో ఆహారధాన్యాల సరిత విరివిగా లభ్యమౌతాయి.

ప్రభుత్వ వ్యవస్థద్వారా ఆహారధాన్యాల సరఫరాను తగ్గించడానికి అనేక మార్గాలు సూచిస్తున్నారు. చౌకడిపోల ద్వారా జరిగే ఆహారధాన్యాల సప్లయిలను నెలకు అయిదు వందల రూపాయలు. అంతకంటె తక్కువ ఆదాయం గలవారికి పరిమితం చేయాలనడం అందులో ఒకటి. ఇందుకు ప్రత్యామ్నాయంగా మరొక ప్రతిపాదన కూడా కలదు. జీతాలు పొందేవారని లేదా వ్యవసాయేతర కులవారనే విచక్షణ లేకుండా ఆదాయం పన్ను చెల్లించవలసినవారందరికి చౌకడిపోల్లద్వారా ఆహారధాన్యాలను సప్లయి చేయాలని ఈ ప్రతిపాదన సూచిస్తున్నది.

ఈ రెండు ప్రతిపాదనలు పరిపాలన సంబంధమైన సమస్యలు కొన్నింటిని సృష్టించగలవు. అయితే, ఆదాయంపన్ను ప్రాతిపదికగా తీసికొనడం కొన్ని సంవత్సరాలుగా కొన్ని రాష్ట్రాలలో అమలులో వుంటున్నది

వృత్తి ప్రాతిపదికపై ఆహారధాన్యాలను పంపిణీ చేయాలన్న మరొక మాటన కూడా వుంది.

గ్రామ ప్రాంతాలలో పెక్కు చౌకడిపోలు ఏర్పాటైనప్పటికీ పనిచేయకుండా వున్నందున వాటిని రద్దుచేసే అవకాశం కూడా కలిపిస్తున్నది.

రాష్ట్రాలలో ఆహార పరిస్థితి మెరుగుపడిగలదని అనిపిస్తున్నప్పటికీ మారుమూలకు గోధుమ తక్కువగా రవాణాకావడం వల్ల, ధాన్యసేకరణ మందకొడిగా జరగడం వల్ల ఆహార శాఖ అధికారులు ఆందోళన వెలిబుచ్చారు.

కేరళకు ఉత్తరప్రదేశ్ బియ్యం

న్యూఢిల్లీ, మే 20— కరువు నివారణ తట్టుకోడానికి కేరళకు బియ్యం సప్లయి చేయడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంగీకారం చేసినట్లు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. కె. ఆంథోనీ తెలియజేశారు.

నేటి ఉదయం యు. ఎ. ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణను కలుసుకున్నప్పుడు ఈ హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

మొన్న హోమ్ మంత్రి శ్రీ కె. కరుణాకరన్ కూడా విన్న శ్రీ బహుగుణను కలుసుకుని ఆహార పరిస్థితి గురించి చర్చించారు.

మాస్కోలో గ్రోమికోతో కమాల్ హుస్సేన్ చర్చలు

మాస్కో, మే 20— బంగ్లాదేశ్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ కమాల్‌హుస్సేన్ మొన్న ఇక్కడ సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి గ్రోమికోతో సంభాషణలు జరిపినట్లు "టాస్" ప్రకటించింది.

అణుశక్తి పరీక్ష ప్రయోజనాలు

శ్రీ సెత్నా వివరణ

న్యూఢిల్లీ, మే 20— పెద్ద పరిమాణంలో మట్టి, రాయిని తరలించడానికి అణుశక్తిని వినియోగించవచ్చునని ఇండియా అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ సెత్నా అన్నారు.

గనుల క్షేత్రాలలో ఉన్న తిని హెచ్చించడానికి కూడా వినియోగించవచ్చునని అన్నారు.

అయితే అచ్చిరమైన రజనులు అలించేంత వరకు అణుశక్తిని ఇందుకు వినియోగించాలని కాము భావించడంలేదని ఆయన స్పష్టపరిచారు.

అణుశాస్త్రం అభివృద్ధి: మే నెల ప్రాధాన్యం

న్యూఢిల్లీ, మే 20— అణుశాస్త్రం అభివృద్ధిలో మే నెలకు ప్రత్యేక ప్రాధాన్యం వుంది ప్రధాన ఘట్టాలన్నీ ఈ నెలలోనే జరిగాయి.

1956 మే 21: అమెరికా మొట్టమొదటి సారిగా హైడ్రోజన్ బాంబుపరీక్ష. 1957 మే 17: బ్రిటన్ మొట్టమొదటి హైడ్రోజన్ బాంబు పరీక్ష. 1958 మే 10: అణ్వస్త్రాలు తయారుకాకుండా కృషి జరుపుతున్నట్లు చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ అర్మన్ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించడం.

1959 మే 14: అణు శక్తి అభివృద్ధి కార్యక్రమాలలో సహకారానికి కెనడా, వాకిస్తాన్‌ల ఒప్పందంపై సంతకాలు 1961 మే 19: అణు శక్తి శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకోవడంతో సహకారానికి సంబంధించి బ్రిటన్, సోవియట్ యూనియన్‌ల అయిదేళ్ళ ఒప్పందంపై సంతకాలు చేయడం.

1962 మే 24: థాలో అణు శక్తి కేంద్రం నిర్మాణం ప్రారంభమైనట్లు ప్రకటించడం.

1964 మే 18: ప్రధాని నెహ్రూ మరణించడానికి తొమ్మిది రోజులుముందు న్యూయార్క్ టెలివిజన్ ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు. "యుద్ధంలో అణ్వస్త్రాలకు ఉపయోగించరాదన్న దే మా దృఢసంకల్పం మేము అణుబాంబులను చేయదలచాము. చేస్తామని నేను భావించడంలేదు

అణు శక్తిరంగంలో పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకొనడానికి అమెరికా, సోవియట్ యూనియన్‌లు మూడు సంవత్సరాల ఒప్పందంపై సంతకాలు చేశాయి.

వాల్టిమోర్ ఓడరేవులో నౌకల రాకపోకలకు మార్గదర్శకంగా వుండడానికి అణు విద్యుత్‌తో ఎర్పాటుచేసిన ప్రపంచంలో మొట్టమొదటి "బెకన్ హౌస్" ఎని ప్రారంభించడం.

1965 మే 14: చైనా రెండవ అణ్వస్త్ర పరీక్ష.

1966 మే 9: "థర్మోన్యూక్లియర్ మెటీరియల్"గల అణ్వస్త్రాన్ని పరీక్షించినట్లు చైనా ప్రకటన.

1963 మే 11: మే నెలవ తేదీ లోకసభ తర్వ సందర్భంలో ప్రధాని ఇందిరా గాంధి ప్రసంగాన్ని పరిశీలించి అణు శక్తి విధానానికి సంబంధించి ఇండియా ప్రభుత్వ ఆలోచనలో "స్పష్టమైన మార్పు" వచ్చినట్లు కానవస్తున్నదని భారతీయ పత్రికలు వ్రాశాయి.

మంత్రి శ్రీ నూకల పరిస్థితి మెరుగుదల

కర్నూలు, మే 20— గత శుక్రవారం నాడు గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామకృష్ణారెడ్డి కోలుకుంటున్నారు.

నేడు శ్రీ నూకల రామకృష్ణారెడ్డిని ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, మహిళా సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి రాయలసీమ అభివృద్ధిబోర్డు చైర్మన్ శ్రీ కె. వి. నరసప్ప, ఉస్మానియా వైస్-ఛాన్సలర్ శ్రీ ఎన్. వి. పి. ఉత్తమరెడ్డి కలుసుకుని పరామర్శించారు.

"జపాన్ తన అణు విధానాన్ని మార్చుకొనాలి"

పలువురి సూచన

టోక్యో, మే 20— ఇండియా పొగర్వంలో జరిపిన అణుశక్తి పరీక్షను జపాన్ ప్రభుత్వం, ప్రతిపక్షాలు తీవ్రంగా గర్హించినప్పటికీ, జపాన్ తన అణువిధానాన్ని మార్చుకొనాలని పలువురు సూచించారు. ఇందుకు ఉదాహరణగా వారు ఇండియా అణుశక్తి పరీక్షను చూపుతున్నారు.

జపాన్ ఇంతవరకు అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం పై సంతకంచేయలేదు. రక్షణ అవసరాలకు అణ్వాయుధాలను సేకరించకుండా తమను ఎవరూ నిషేధించకూడదని జపాన్ స్పష్టం చేసింది.

ఇండియా అణుశక్తి పరీక్ష జరపడంతో అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపట్ల జపాన్ వైఖరి మరింత కఠినం కాగలదని రాజకీయ పరిశీలకుల అభిప్రాయ పడుతున్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని రుచీకరించడానికి జపాన్‌లో దామపక్షాలు, మితవాద పక్షాలు కూడా ప్రతిపాదిస్తూనే వున్నాయి.

జీవిత భీమా సంస్థ పాలసీదారుల లాభము కొరకు ప్రకటించబడినది.

ఎల్ ఐసి నుండి, అద్వితీయమైన తగ్గింపు
(సదుపాయము, మే 31 వరకు మాత్రమే ఉంటుంది.)

సగములో ఆపివేసిన పాలసీ మీ కుటుంబమునకు ఆధారము కాజాలదు

ప్రతిరోజూ ఎల్ ఐసి 1200లకు పైగా నిశ్చయముచేసే పాలసీలలోనూ, చాలా మంది రిక్త హస్తాలతో వెళ్ళిపోతారు. ఎందువల్లనంటే అంతమైన పాలసీలు ఎవరికీ కూడా లాభము చేకూర్చవు.

మీ పాలసీ ఎలా అంతమవుతుంది?

1. మీకు అదనముగా ఇచ్చిన రోజులలో కూడా మీ ప్రీమియమ్ కట్టకపోతే అది అంతమవుతుంది.
2. నిలవ బాకి ప్రీమియమ్ 6 నెలలలోగా వడ్డీతో సహా కట్టకపోతే!

కాని మీరు మీ పాలసీని పునరుద్ధరింపవచ్చును—ఎలాగా?

ఒకవేళ ఎన్యూర్ చేసిన మొత్తము 10,000 రూపాయల దాకా ఉంటే, మీరు మీ పాలసీని, వైద్య పరీక్ష లేకుండానే పునరుద్ధరింపవచ్చును. కాని, ఈ తగ్గింపు సదుపాయము మే 31 వరకు మాత్రమే దొరుకుతుంది.

ఇప్పటిదాకా మీరు ఏ చర్య తీసుకోనక పోయినా, ఈ ప్రత్యేక తగ్గింపులకు ఇంకా సమయము మించిపోలేదు. ఇవి మే 31 వరకూ అమలులో ఉంటాయి

మీ కుటుంబ భవిష్యత్తు రక్షణకు ఇది సహాయపడుతుంది అని మీకు నమ్మకము కల్గడం వల్లనే మీరు మీ పాలసీని తీసుకున్నారు. కాని తాత్కాలికమైన కష్టాల వలన పాలసీ అంతమైంది.

మీకు అతి ప్రియమైన వారి భవిష్యత్తు రక్షణకొరకు ఈ ప్రత్యేక అవకాశమును పోగొట్టుకొనవద్దు. ఏదైతే మీరు ఈరోజే చేయగలరో దానిని రేపటికి వాయిదా వేయవద్దు!

నేడే మీ పాలసీని రక్షించుకోండి. మీ ఎల్ ఐసి ఏజంటును చూడండి, లేదా అతి దగ్గిరైన మా ఆఫీసుకు వెళ్ళండి. ఇప్పుడే—అది చాలా ఆలస్యమవకుండా!

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

mcm/lic/26 tel/r



ఉచితం! బహుమతి

ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ (బహదూర్ డీలర్స్ II)

బహుమతి స్కీము

మెడిమిక్స్ ఔషధ సబ్బు

తయారుచేయువారినుండి.

వివరములకు మా డీలర్స్ ద్వారా విచారింపుడు.

CHOLAYIL PHARMACEUTICALS
1, Palayakata St, Madras-600023.



ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక చదవండి

"మోడరన్ రూఫ్" ఆస్ఫాల్టిక్ డోర్యా రేకులు

ఖాతాదారులకు — వినియోగదారులకు

విజ్ఞప్తి

రేకుల తయారీకి అవసరమగు అన్ని ముడి పదార్థముల ధరలు అత్యధికముగా పెరుగుటవల్ల తప్పని సరిగా మన "మోడరన్ రూఫ్" రేకుల ధరలను పెంచవలసివచ్చినది. సహృదయముతో అభిమానించగలరని ఆశించుచున్నాము.

"మోడరన్ రూఫ్" రేకు 1కి
అన్ని టాక్సులతో సహా

స్టాండర్డు క్వాలిటీ రు. 7 మాత్రం
స్పెషల్ క్వాలిటీ రు. 8 „

వివరణ

ఆధునిక, సాంకేతిక నిపుణతతో తయారుకాబడుచున్న "మోడరన్ రూఫ్" రేకులు – వేసవియందు చల్లదనము–శీతాకాలమందు వెచ్చదనము, ఇన్సూ–పగలక, విరుగక–అగ్నిబాధలనుండి కాపాడుచు – వర్షమును చొరనీయక–అన్ని విధముల, అధికబలముతో, అందరకు అందుబాటులో అందుచున్నవి.

ఉత్పత్తిదారులు:
మోడరన్ రూఫింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్
తాడిమళ్ళ (వయా) నిడదవోలు (AP)

పంపిణీదారులు:
మోడరన్ రూఫింగు ఏజన్సీ
నిడదవోలు (AP)

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao

జంటనగరాల అనుబంధం

ఆంధ్రజ్యోతి

విజయవాడ, మే 21, 1974 మంగళవారం

నల్గొండ జిల్లాలో చిన్ననీటి పారుదల పథకాల నిర్వహణ

79 వేలు మంజూరు

నల్గొండ, మే 20— నల్గొండజిల్లా పరిషత్ ఒకటవ స్థాయిసంఘం కలెక్టరు శ్రీ పి. పి. విలియమ్స్ అధ్యక్షతన ఇటీవల జరిగింది.

ఇప్పటివరకు విస్తృత పథకం క్రింద 33 లక్షల 32 వేల రూపాయలు వ్యయం చేసినట్టు, 20 రోడ్డు పనులు, 18 చిన్న నీటి పారుదల పథకాలు. 115 సామాజిక నీటి పారుదల బావులు చేపట్టినట్టు కలెక్టరు చెప్పారు.

పరిమిత స్థాయిలో ఎరువుల వినియోగం ద్వారా, అధిక వ్యవసాయం సాధించే పద్ధతులను రైతులకు తెలియజెప్పవలసిందిగా వ్యవసాయశాఖ అధికారులనుఆయనకోరారు.

నల్గొండ జిల్లాలో 940 చిన్న [illegible] లకు 8 37,980 రూపాయలు [illegible] బ్యాంకు ఆఫ్ హైదరాబాదు నుంచి పెట్టినట్టు కలెక్టరు చెప్పారు.

చిన్న నీటిపారుదల పథకాల నిర్వహణకు, సమీక్షకు 79 వేలు కేటాయించడానికి సమావేశం నిశ్చయించింది.

చిన్న రైతుల అభివృద్ధి పథకం క్రింద బావులకు కనెక్షన్లు యిచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి సంస్థ 10 లక్షలు విడుదల చేసినట్టు కలెక్టరు తెలియజేశారు.

నల్గొండ జిల్లాలో కోటి 83 లక్షల ఋణాలు

రైతులకు పంపిణీ చేసినట్టు కలెక్టరు వెల్లడి

నల్గొండ, మే 20— నల్గొండ జిల్లా పరిషత్ రెండవ, మూడవ స్థాయి సంఘం సమావేశం కలెక్టరు శ్రీ పి. పి. విలియమ్స్ అధ్యక్షతన ఇటీవల జరిగింది.

1973–74 లో స్వల్పకాలిక ఋణాలుగా కోటి రూపాయలు, మధ్య కాలిక ఋణాలుగా 10 లక్షలు, దీర్ఘకాలిక ఋణాలుగా 30 లక్షల 43 వేల రూపాయలు సహకార బ్యాంకులద్వారా పంపిణీ చేసినట్టు కలెక్టరు చెప్పారు.

ఋణాల వసూలు త్వరితం చేయవలసిన అవసరాన్ని [illegible] అయన నొక్కి [illegible] యంత్రణ పథకాల [illegible] తనం వల్ల అయన విచారం [illegible] పెద్ద శిబిరాలు నిర్వహించవలసిన న్యాయాధికారి కోరారు.

[illegible] వెల వాటాధనంతో జిల్లా పారిశ్రామిక సహకార మార్కెటింగ్ సొసైటీ ఏర్పాటు కానున్నట్టు అయన చెప్పారు. 59 పాఠశాలల భవన నిర్మాణం పూర్తి అయిందని మిగిలిన 10 భవనాల నిర్మాణానికి ఎడు లక్షలు అవసరమని అయన అన్నారు.

నాలుగవ స్థాయి సంఘం శ్రీ సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించింది. శ్రీల ఆర్థిక స్థితిమెరుగుపరచడానికి కార్యక్రమాలు రూపొందించవలసిందిగా కలెక్టరు శ్రీ సంక్షేమ శాఖాధికారిని కోరారు.

నల్గొండ జిల్లాలో హరిజనుల ఇళ్ల పథకం అమలు పూర్తి

పరిషత్ స్థాయీ సంఘ సమావేశంలో కలెక్టర్ వెల్లడి

నల్గొండ, మే 20— ఈనెల 16న జరిగిన నల్గొండ జిల్లా పరిషత్ అయిదవ, ఆరవ, ఎడవ స్థాయీ సంఘం సమావేశాలకు జిల్లాకలెక్టర్ శ్రీ పి. పి. విలియమ్స్ అధ్యక్షత వహించారు.

సమావేశ సభ్యులు సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం శాఖ కార్యకలాపాల గురించి సమీక్షించారు.

హరిజనులకు గృహవసతి కల్పించడానికి ఎల్. ఐ. సి గృహనిర్మాణ పథకం క్రింద 40 లక్షల 24 వేల రూపాయల ఖర్చుతో 2175 ఇళ్ళను నిర్మించారు. ఈ పథకం పూర్తిఅయిందని జిల్లా కలెక్టర్ శ్రీ విలియమ్స్ సమావేశ సభ్యులకు తెలిపారు.

కమిటీ సభ్యులు తొమ్మిది వేల రూపాయల గ్రాంటు మొత్తాన్ని వినియోగించారు.

నల్గొండలో బాలికల హాస్టల్, కోదాడ, ఆలేరులో బాలుర హాస్టళ్ళు నిర్మించడానికి స్థలాలను ఎన్నికచేయవలసిందిగా కలెక్టరు జిల్లా సాంఘిక సంక్షేమం శాఖాధికారిని కోరారు.

సమావేశంలో [illegible] శ్రీ రాజ రత్నం [illegible] షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్‌షిప్‌ల మొత్తం పూర్తిగా వినియోగమయ్యేటట్టు చూడవలసిన అవసరం వున్నదని అన్నారు.

స్థాయీ సంఘాల సమావేశాలకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

కల్లు దుకాణాల వేలంపాటల రద్దు

ముఖ్యమంత్రికి గీత పనివారల నాయకుని విజ్ఞప్తి

హైదరాబాదు, మే 20— కల్లు దుకాణాలకు వేలంపాటలను రద్దుచేసి గీత పనివారి సహకార సంఘాలకు వచ్చే సంవత్సరం నుంచి అప్పజెప్పడం చేయాలని ఆంధ్రప్రదేశ్ కల్లు పనివారుల సంఘం అధ్యక్షుడు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కోరారు.

సహకార సంఘాలకు కాలపరిమితి ఇచ్చేందుకు వీలుగా దుకాణాల గ్రూపింగ్‌ను రద్దు చేయాలని మిత్రపక్షాలు కోరారు. ఇతర జనాభా ప్రాతిపదికన సమాంతరంగా కల్లు గీత పనివారిని దుకాణాలు ఆధీనంలోకి తీసుకోవడానికి సహకార సంఘాన్ని ఏర్పాటుచేయాలనికూడా అయన కోరారు.

నిజామాబాద్ సూపర్ బజారులో మందుల విభాగం ప్రారంభం

విజయవాడ, మే 20— ఇక్కడి సూపర్ బజారులో మందుల విభాగాన్ని కడచిన సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రభుత్వ అనువత్రి సూపరింటెండెంట్ డాక్టరు హెచ్. వి. ఖన్నా అధ్యక్షత వహించారు. సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. భీమరావ్ ప్రసంగించారు.

బిజినెస్ మేనేజరు శ్రీ ఎం నజీరుద్దీన్ వందన సమర్పణ చేశారు.

మాజీ కల్వకుర్తి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు జైలు శిక్ష

హైదరాబాదు, మే 20— మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేసిన శ్రీ మహ్మద్ సిద్దికి అలీని ఇక్కడి స్పెషల్ జడ్జి విచారించి రెండు నెలల జైలు శిక్ష విధించారు.

వృత్తి పన్ను మదింపు వేయడంలో పక్షపాతం చూపిస్తానని కల్వకుర్తికి చెందిన శ్రీ ఎన్. నరసయ్య వద్ద నుంచి 25 రూపాయలు లంచంగా తీసుకొన్నారన్న ఆరోపణపై అతనిపై కేసు పెట్టడం జరిగింది.

అవినీతి నిరోధక శాఖ ఈ కేసు దర్యాప్తు చేసింది.

కల్లూరు సమితిలో అధిక దిగుబడి పంటల ప్రణాళిక

ఖమ్మం, మే 20— కల్లూరు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఖరీఫ్‌కాలంలో 10250 ఎకరాలలో వరి, 800 ఎకరాలలో ప్రత్తి, 625 ఎకరాలలో మొక్కజొన్న, 250 ఎకరాలలో పప్పుధాన్యాలు, 100 ఎకరాలలో అముదాలు 100 ఎకరాలలో ప్రొద్దు తిరుగుడు పువ్వు అధిక దిగుబడి పంటలు వేయడానికి నిశ్చయించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ వై. రంగారెడ్డి లక్ష్యాలను మించి ఉత్పత్తి సాధించడంలో సభ్యులు సహకరించి, పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కొత్తగా ఎన్నికైన సర్పంచ్ శ్రీ కె. కోటయ్య సమితి సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు.

మే 23 గురువారం విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

గురువారం 23 వ తేదీ నుండి ఆదివారం 26 వ తేదీవరకు

రోజూ 4 ఆటలు : 11–00; 2–30; 6–15 & 9–30.

శాంతి (ఎయిర్‌కూల్డు) [హైదరాబాద్] | షామ్ (ఎయిర్‌కండిషన్డ్) [హైదరాబాద్] | రాజేశ్వర్ [సికిందరాబాద్]

రాజరాజేశ్వరి (వరంగల్) | తదుపరి మార్పు : సుందర్ (ఖమ్మం)

అడ్వాన్సు బుకింగ్ :— "శాంతి" "షామ్" మరియు "రాజేశ్వర్" లలో రోజూ ఉ॥ 11-00 గం॥ నుండి మ॥ 1-00 గం॥ వరకు. మరల సా॥ 4-00 గం॥నుండి 6-00 గం॥ వరకు పై తరగతికి కలదు.

విజయవంతమైన 9వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు : 2–30, 6–15 & 9-30.

శాంతి (ఎయిర్ కూల్డ్) (హైదరాబాద్) | రాజేశ్వర్ (సికింద్రాబాద్) | సుందర్ (ఖమ్మం)

ఫోర్జరీచేసిన వ్యక్తి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 20—ముషీరాబాద్ సెటిల్‌మెంట్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజనీర్ స్థానాలను పోర్జరీచేసి పరీక్షల డైరెక్టర్ తరపున సిమెంటు పర్మిట్లు అక్రమంగా పొందుతున్న పి. యాదవ్‌రావును నగర పోలీసులు అరెస్టుచేశారు.

అతను 11 వేల బస్తాల సిమెంటుకు పర్మిట్ తీసుకుంటుండగా నేర విభాగం అయిదవ టీము ఇన్‌స్పెక్టర్ శ్రీ రషీదుద్దీన్ అరెస్టు చేశారు.

నేర విభాగం రెండవ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె. నరసింహ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నది.

అరెస్టు అయిన రైల్వే కార్మికుల విడుదల

ప్రభుత్వానికి ప్రజాహక్కుల కమిటీ కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాదు మే 20 — సమ్మె సందర్భంగా అరెస్టుఅయిన రైల్వే కార్మికులు అందరిని విడుదలచేయాలని ప్రజాహక్కుల కమిటి కార్యదర్శి శ్రీ పి వెంకటేశ్వర్లు మొన్న ఒక ప్రకటన చేశారు

సమ్మె కారణంగా అక్రమంగా అన్యాయంగా 25 వేల మంది రైల్వే కార్మికులను ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆయన ఆరోపించారు.

భాషా పరిశోధనలో ఎదుర్కొనే ఇబ్బందులు

హైదరాబాద్ సదస్సులో చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 20—దేశంలో వివిధ విశ్వవిద్యాలయాలలోని తెలుగు శాఖల శాఖాధ్యక్షులు, అధ్యాపకులు మొన్న ఇక్కడ సమావేశమై "పరిశోధనలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు" అన్న అంశంపై చర్చలు జరిపారు.

సమావేశానికి శ్రీ ఇండువల్లి లక్ష్మీరంజనం అధ్యక్షత వహించారు. అధ్యాపకులు శ్రీ గంటిజోగి సోమయాజులు, శ్రీ బిరుదు రాజు రామరాజులు చర్చకు అవసరమైన మౌలికాంశాలను సదస్సుముందు వుంచారు.

ఎం. ఎ స్థాయిలో భాషా పారస్వతాలలో విస్తారం సిద్ధించాలని, పరిశోధనా తరగతులలో చేరే విద్యార్థులను బాగా జల్లించి తీసుకోవాలని, విద్యార్థుల పరిశోధనావ్యాసాలను ప్రచురించాలని, తక్కని పరిశోధనా గ్రంథాలను సమకూర్చాలని చర్చలో సూచించడం జరిగింది.

ఈ అంశాలను పరిశీలించేందుకు ఒక ఉపసంఘాన్ని నియమిస్తున్నట్టు సదస్సు అధ్యక్షుడు ప్రకటించారు. ఉపసంఘంలో మూడు విశ్వవిద్యాలయాల తెలుగు శాఖల అధ్యక్షులు సభ్యులుగా వుంటారు.

చర్చలలో అధ్యాపకులు శ్రీయుతులు ఎన్. వెంకట్రావు, టి ఎన్ రెడ్డి, తూమాటి దొణప్ప, టి. కోదండరామయ్య, దివాకర్ల వెంకటావధాని ప్రభృతులు పాల్గొన్నారు.

అదేరోజు సాయంత్రం "పారిభాషిక పదాలు, పాఠ్యగ్రంథాలు అన్న అంశంపై ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షుడు ఆచార్య వి. సర్వేశ్వరరావు అధ్యక్షతన సదస్సు జరిగింది.

"పారిభాషిక పదాలు, పాఠ్యగ్రంథాల అధ్యయనాంశాలు" అన్న అంశంపై తెలుగు అకాడెమికి చెందిన డాక్టర్ ఎం. వి. శాస్త్రి ఒక వ్యాసాన్ని చదివారు.

తెలుగు అకాడెమి నిర్ధారించే సాంకేతిక పదజాలాలను మలచేటప్పుడు అర్థవంతంగా వుండాలని, కొఠారి కమిషన్ సూచించిన తెలుగు ఇంగ్లీషు ద్వైభాషా సిద్ధాంతాన్ని ప్రోత్సహించాలని, పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులలో చేరే తెలుగు (మీడియం) విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఒకటి రెండు మాసాలు ఇంగ్లీషు అధ్యయన తరగతులను నిర్వహించాలని విశ్వవిద్యాలయాలకు సదస్సు విజ్ఞప్తిచేసింది.

చర్చలలో ఆచార్యులు ఎం. ఎస్. వి. సుబ్రహ్మణ్యం, కె హనుమంతరావు, వి ఎం. రెడ్డి, వి. రామదాసు, వి. రామరాజు, ఎన్. మాలకొండారెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

టైపు రైటర్ల దొంగ అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 20— వివిధ కార్యాలయాల నుంచి టైపు రైటర్లను దొంగిలిస్తున్న కె ఎస్ ప్రకాష్ అను 24 వంవత్సరాల యువకుడిని నగర పోలీసులు ఇటీవల అరెస్టు చేసి, తొమ్మిదివేల రూపాయల విలువగల మూడు టైపు రైటర్లను అతని నుంచి స్వాధీనం చేసుకున్నారు.

గాంధీనగర్, అకౌంటెంట్ జనరల్ కార్యాలయం, జీవిత బీమా సంస్థ కార్యాలయాలనుంచి టైపురైటర్లు పోయినట్టు ఫిర్యాదులు అందాయి.

నేర విభాగం నాలుగవ టీము ఇన్‌స్పెక్టర్ శ్రీ హుస్సేన్ ఖాన్ నిందితుని అరెస్టు చేశారు.

బెంగుళూరులో భారీ వృష్టి

బెంగుళూరు, మే 20— బెంగుళూరు దాని పరిసర ప్రాంతాలలో కడచిన పది రోజులుగా తొలకరి వానలు కురుస్తున్నాయి. నిన్నటికి నగరంలో భారీవర్షం పడింది. ప్రతిరోజు సాయంత్రం పూట ఉరుములు మెరుపులతో వర్షం కురుస్తున్నది.

విజయవంతమైన 28 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు : 2-30, 6-15 & 9-30

వెంకటేశ్వర (ఎయిర్‌కండిషన్డ్) హైద్రాబాద్ : రాజరాజేశ్వరి (వరంగల్)

విజయవంతమైన 14 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు : 2-30, 6-15 & 10-00

సుదర్శన్ (ఎయిర్ కూల్డ్) (హైద్రాబాద్) అశోక్ (మెదక్) కాకతీయ (వరంగల్)

— అన్నపూర్ణా రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!

విజయా వారి మాయాబజార్ (సరికొత్త ప్రింటు)

తా॥ ఎన్. టి. రామారావు నాగేశ్వరరావు, యస్. వి. రంగారావు, రేలంగి, గుమ్మడి, సావిత్రి.

ప్యారడైజ్ — సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00 & 9-30

రేట్లు : 3-00, 2-10, 1-59, 1-75 స్త్రీలకు : 1-50, 0-75

విజయవంతమైన 6వ సంయుక్త వారం

అందరూ నూతన నటీ నటులతో నిర్మించిన భారీ రంగుల చిత్రం!

నాయికగా నూతన నటి 'ప్రభ' పరిచయం మరియు 'ప్రభ' అత్యుత్తమ నటన తప్పక చూడండి.



(A) పెద్దలకు మాత్రమే

దీపక్ (హైద్రాబాద్) చిత్రాణి (సికింద్రాబాద్)

రోజూ 3 ఆటలు : 3-15, 6-30 & 9-30.

రామా (వరంగల్) పెంపటలక్ష్మి (ఖమ్మం) భరత్ (మహబూబ్‌నగర్)

— మాధవీ మూవీస్ రిలీజ్

విజయవంతమైన 10 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు

సంగం (ఎయిర్‌కండిషన్డ్) - హైద్రాబాద్

2-30, 6-15 & 9-30.

అంజలి (సికింద్రాబాద్) 2-15, 6-00 & 9-30.

సరోజ్ (వరంగల్) రాధిక (ఖమ్మం) విజయ (విజయవాడ) తీరందాజ్ (కరీంనగర్)

అడ్వాన్సు బుకింగ్ : "సంగం", "అంజలి"లలో రోజు ఉదయం 11-00 గం॥నుండి మ॥ 1-00 గం॥వరకు మరల సా॥ 4-00 గం॥నుండి 6-00 గం॥వరకు పై తరగతులకు కలదు